వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 25, డిసెంబర్ 2025 16 పేజీలు

## నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం



ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు మరింత చేరువైన ఆధార్ సేవలు

ఆధార్ సమస్యలకి ప్రజలకు చేరువలో ఆధార్ కేంద్రం

ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

ఆధార్ నిర్వాహకులు చిట్యాల రోజా, చక్రి కీలక పాత్ర

వెంకటాపురం, ప్రభాతవార్త


నేటి డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరికి

2లో...

నేడు క్రిస్మస్

# సర్వలోక రక్షకుడు.. ఏసుక్రీస్తు





కరుణామయుడు,దయామయుడే ఏసుక్రీస్తు

దైవ కుమారుడు, పాపుల రక్షకుడే ఏసుక్రీస్తు

పశువుల పాకలో జన్మించిన ఆయనే క్రీస్తు

క్రీస్తు పూర్వం,క్రీస్తు శకానికి నాంది

ఏసుక్రీస్తు జననం సర్వలోక రక్షణం

నెల్లికుదురు,ప్రభాతవార్త

ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచవ్యాప్తంగా క్రీస్మస్ పండుగ జరుపుకుని,ఎంతో పవిత్రంగా భావిస్తారు.జీసస్ జన్మించి రెండువేల పైచిలుకు సంవత్సరాలుగా కరుణామయుడుగా,దయామయుడుగా

2లో..

సమ్మక్క తల్లి గోత్రం బండారి

పూజార్ల అనుమతితోనే గద్దెల తరలింపు

పూర్వికుల ప్రకృతి సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నాం

ఆదివాసీ గిరిజనుల సాంప్రదాయ పద్ధతిలో నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజుల ప్రతిష్టాపన



2లో..

# నూతన గద్దెలపై కొలువుదీరిన.. పగిడిద్దరాజు, గోవిందరాజు

నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజుల ప్రతిష్ఠాపన ఆదివాసీ గిరిజనుల సాంప్రదాయ పద్ధతిలో డోలు చప్పుళ్ళతో, సంప్రదాయ గిరిజన నృత్యాలతో అంగరంగ వైభవంగా పగిడిద్దరాజు, గోవిందరాజుల ప్రతిష్ఠాపన కార్యక్రమం అత్యంత సంబరాల నడుమ చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ, ఆదివాసి పూజారుల సలహాలు సూచనలతో 101 కోట్ల రూపాయల నిధులతో మేడారం సమ్మక్క సారక్క గద్దెల ప్రాంగణం అభివృద్ధి చేపట్టిన సంగతి తెలిసిందే.

ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

## ఆదివాసీలకు సర్వస్వం పసుపే : మంత్రి సీతక్క

పూజారుల అనుమతితోనే ప్రతిష్టాపన. మంత్రి సీతక్క.భక్తులకు దర్శన సౌకర్యార్థం ఒకే వరుసలో నూతనంగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం గద్దెల ప్రాంతంలో చేస్తున్న పునరుద్ధరణ పనులలో భాగంగా నూతన గద్దెల మీద బుధవారం ఉదయం పగిడిద్దరాజు, గోవిందరాజుల ప్రతిష్ఠాపన జరిగిందని చెప్పవచ్చు.ఈ క్రమంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా జరిగిన గద్దెల విస్తీర్ణంలో మొదటి అడుగు ఇది.మేడారంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల



2లో..

# గ్రామ వికాసానికి సర్పంచ్‌లే పునాది

-ప్రజల వెన్నంటే ఉండి సమస్యలు పరిష్కరించాలి...

-గ్రామ పంచాయతీల అభివృద్ధికి అంకితభావంతో పని చేయాలి

-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

-కాటారం సబ్ డివిజన్ సర్పంచ్‌ల అభినందన సభలో మంత్రి శ్రీధర్‌బాబు

కాటారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పిరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలకు నతూనంగా ఎన్నికైనా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా

## మీ వెంట మేముంటాం..

-దాచుకున్న డబ్బులు ఇవ్వడానికి మీకేందుకు నిర్లక్ష్యం

-విశ్రాంత ఉద్యాయుల సమస్యను శాసనమండలిలో వినిపిస్తా

-రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు మద్ధతుగా

-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు



2లో...

## సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు

(మొదటి పేజీ తరువాయి..)

క్రైస్తవులతో ఆరాధనలను అందకుంటున్నారు. క్రీస్తు జన్మించే కాలం నాటికి రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టస్ సీజర్ తన రాజ్యంలో ఎంతమంది జనాభ ఉన్నారో లెక్కించారు. సులభంగా లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవ్వరిగ్రామాలకు వారు వెళ్ళి డిసెంబర్ 25లోగా చేరుకోవాలని ఆజ్ఞాపిస్తాడు. అదే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరితో జోసఫ్‌కు పెండ్లి కుదురుతుంది. ఒక రోజున మేరికి గాబ్రియేల్ అనే దేవదూత కలలో కన్పించి ‘ ఓ మేరీ ! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగా గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మనిస్తావు.. అంతే కాదు నీకు పుట్టె బిడ్డకు ఏసు అని పేరుపెట్టాలని అతడు దేవుని కుమారుడు అని తెలియచేస్తుంది.

దేవదూత చెప్పిన విధంగానే మేరీ గర్భం దాల్చింది. ఈ విషయం తెలిసిన జోసఫ్ ఆమెను వివాహాం చేసుకోరాదని నిర్ణయించుకుంటాడు. ఐతే అదేరోజు రాత్రి కలలో దేవదూత కనపడి ‘మేరీని నీవు విడిచిపెట్టోద్దు, ఆమే భగవంతుని వరంతో గర్భవతి అయింది. ఆమేకు పుట్టె కుమారుడు దేవుని కుమారుడు. తనను నమ్మిన ప్రజలందరిని వాళ్ళ పాపాల నుండి రక్షిస్తాడు’ అని పలికింది. జోసఫ్ దైవాజ్ఞను అనుసరించి మేరీని ప్రేమతో ఆదరించారు. ఇక రాజాజ్ఞ ప్రకారం జోసఫ్, మేరీలు తమ స్వగ్రామమైన బెత్లేహామ్‌కు బయలుదేరుతారు. అయితే వారక్కడికి చేరుకునే సరికి ఉండటానికి వసతి దొరుకలేదు. చివరకు ఓసత్రం యజమాని తన పశువుల పాకలో ఆశ్రయం కల్పించాడు. అక్కడే సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తుకు మేరీమాత జన్మనించింది. ఆరాత్రి ఆ ఊరిపక్క పొలాల్లో కొంతమంది తమ గొర్రె మందలకు కాపల కాస్తున్నారు. ఆ సమయంలో ఆకాశం నుండి ఒక దేవదూత వారి ముందుకు దిగి వచ్చాడు. ఆ దూత చుట్టూ వెలుగులు ప్రసరించడంతో గొర్రెల కాపర్లు భయపడ్డారు. ‘ మీరు భయపడకుడి ఒక సంతోకరమైన వార్తను తెలియచేయడానికి ఇక్కడకు వచ్చాను.. ఈ రోజు బెత్తేహామ్‌లోని ఓ పశువుల పాకలో లోక రక్షకుడు పుట్టాడు. ఆయనే మీ ప్రభువు.. ఒక పసికందు గుడ్డల్లో చుట్టి, పశువుల తొట్టిలో ఆమ్మ పొత్తిల్లలో పడుకొని ఉంటాడని, ఇవే మీకు అనవాళ్ళని, అతడే.. అతడే సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు అని చెప్పారు. గొర్రెల కాపరులతో ఈ విషయం గురించి చెపుతుండగానే అ ప్రాంతమంతా ఆకాశం నుంచి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయింది. అలా అక్కడకు చేరుకున్న దేవదూతలు దేవుని స్తుతిస్తూ గీతాలు పాడి మాయమయ్యారు. గొర్రెల కాపరులు హుటాహుటినా దేవదూత చెప్పిన పశువుల పాకను చేరుకున్నారు. అక్కడ పశువుల తొట్టిలో పడుకుని ఉన్న శిశువుతోపాటు మేరీ, జోసఫ్‌లను చూశారు. దేవదూత తమకు చెప్పిన విషయాన్ని వారు అందరికి తెలియచేశారు. అలా రెండువేల పైచిలుకు సంవత్సరాల కిందట డిసెంబర్ 24న అర్ధరాత్రి 12గంటల తరువాత జీసస్ జన్మించాడు. అందుకే డిసెంబర్ 25న ఏసుక్రీస్తు జన్మధినంను పురస్కరించుకి ప్రతియేట క్రీస్మస్ వేడుకలను ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు అనందంగా జరుపుకుంటారు. కాగ నేడు మండల కేంద్రంలోని వివిధ చర్చుల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుగనున్నాయి.

## నూతన గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజు

(మొదటి పేజీ తరువాయి..)

తరలింపు పూజారుల అనుమతితోనే ప్రతిష్ఠాపన చేస్తున్నామని, పూర్వికులు ఇచ్చిన ఆదేశాలతో పాటు పకృతి సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పెద్దల అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే వరుసలో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువు తరంగా మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నేడు మొదటి ఘట్టం ప్రారంభమైందని, అన్ని కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. పసుపుతో గిరిజనులకు విడదీయలేని అనుబంధం. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వంలో గిరిజనులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు.

స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాం తాన్ని ఆచరించామని ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి.సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం సర్పంచ్ పిరిల భారతీ వెంకన్న, ఆదివాసి పూజారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

ఆధార్ అత్యవసర వస్తువుగా మారింది. గతంలో ఉన్న ఆధార్ కార్డులలో చిరునామా, పుట్టిన తేదీ, పేరు తదితర మార్పులు చేయాలంటే అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి పట్టణ ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చేది. ఈ క్రమంలో ఏజెన్సీ ప్రాంతంలో ఆధార్ సేవలు మరింత చేరువ చేయాలని ఆలోచనతో వెంకటాపురం మండల కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటు చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో ప్రజలకు ఎంతో అవసరమైన నూతన ఆధార్ సేవా కేంద్రం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### ఆధార్ ప్రతి పౌరుడికి కీలకం. ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ సేవలు పొందాలంటే ఆధార్ తప్పనిసరి. ఇకపై వెంకటాపురం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఆధార్ నమోదు, అప్డేట్ సేవలు పొందవచ్చు"అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

### ఆధార్ సమస్యలకి ప్రజలకు చేరువలో ఆధార్ కేంద్రం. ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు ఒక్క ఆధార్ కేంద్రంపైనే మండల ప్రజలు ఆధారపడాల్సి వచ్చేదని, దీంతో బయోమెట్రిక్, అడ్రస్, మొబైల్ నెంబర్ అప్డేట్‌లకు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేదని చెప్పారు. ప్రజల సమస్యలను గుర్తించి నూతన ఆధార్ సేవా కేంద్రం మంజూరు చేయడంలో కృషి చేసిన ములుగు జిల్లా కలెక్టర్ కి, ఈఎస్డీ (మీసేవ) కమిషనర్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యుఐడిఏఐ మార్గదర్శకాలు తప్పనిసరిఆధార్ సేవా కేంద్రంలో యుఐడిఏఐ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, రేట్ చార్ట్ ప్రకారం మాత్రమే రుసుములు వసూలు చేయాలని దేవేందర్ స్పష్టం చేశారు. అధిక రుసుములు వసూలు చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

### నిబద్ధతతో ప్రజలకు ఆధార సేవలు అందిస్తాం. ఆధార్ కేంద్రం నిర్వాహకులు చిట్యాల రోజా, చక్రి

ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించనున్నట్లు ఆధార్ కేంద్ర నిర్వాహకులు తెలిపారు. ఆధార్ నమోదు, సవరణ ప్రక్రియలు ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహిస్తామని వారు హామీ ఇచ్చారు. సేవా నిబద్ధతతో మండల ప్రజలకు ఆధార్ సంబంధిత సమస్యలు త్వరగా పరిష్కారం కానున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభంతో వెంకటాపురం మండల ప్రజలకు ఆధార్ సేవలు మరింత సులభంగా, వేగవంతంగా అందనున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ విజయ్, వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామ వికాసానికి సర్పంచ్‌లే పునాది

బుధవారం కాటారం మండలకేంద్రంలోని ఏవిఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికైనా సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు మంత్రి శ్రీధర్‌బాబు ఘనంగా సన్మానించారు. గెలిచిన అభ్యర్థులు అహంకారిన్ని వీడి, నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, మౌళిక సదుపాయాల కల్పనలో సర్పంచ్‌లు క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మద్ధతుతో గెలిచిన వారు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి(సిఎంఆర్ఎఫ్) సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, ఇటీవల గెలుపొందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మీ వెంట మేముంటాం..

**మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం పిలుపులో భాగంగా బుధవారం మహబూబాబాద్ రేవా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంకా బద్రినారాయణ, గుగులోతు కిషన్‌నాయక్‌ల ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్షను స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ అన్ని సంఘాలు మా దీక్షకు మద్ధతు తెలిపినందున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2024నుండి నేటి వరకు పదవీ విరమణ పొందిన వారు 16వేల మంది ఉండగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 220మంది పదవీ విరమణ పొందగా వారిలో నేటి వరకు ఏ ఒక్కరికి రావాల్సిన బెనిఫిట్స్ ఒక్కరూపాయి కూడా చెల్లించలేదన్నారు. ఈ బెనిఫిట్స్ అందక మనో వేదనకు గురై ఇప్పటి వరకు 36మంది మరణించారని వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ తర్వాత అనేకమైన ఆర్ధిక, ఆరోగ్య సమస్యలు ఏర్పడ్డాయని వాటిని తీర్చుకోవడానికి డబ్బులు లేక ఆర్ధికంగా తీవ్ర ఇబ్బందుల్లో కూరుకపోయామని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులపై కనువిప్పు కలిగి మాకు రావాల్సిన బెనిఫిట్స్‌ను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### -మే వెంట మేముంటాం:ఎమ్మెల్సీ

ఈ దీక్షకు ఎమ్మెల్సీ తక్కెళ్లిపల్లి రవీందర్‌రావు హాజరై దీక్షలో కూర్చున్న వారికి పూలమాల వేసి తన మద్ధతు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయుల వెనుక మేముంటామని హామి ఇచ్చారు. గత 40ఏళ్లుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి వారి వేతనం నుండి కొంత నగదు దాచుకోగా అట్టి డబ్బులు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఎందుకంత నిర్లక్ష్యం అని ప్రశ్నించారు. అనేకమంది ఉన్నత పదవులు అనుభవించి పదవీ విరమణ పొందాక డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను రాబోయే శాసనమండలి సమావేశాల్లో సమస్యను వినిపిస్తానన్నారు. మా పార్టీ ఎమ్మెల్యేలతో మాట్లాడి అసెంబ్లీలో కూడా ఈ సమస్యను లెవనెత్తే విధంగా కృషిచేస్తానని హామి ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, అనేక హామిలు ఇచ్చి అమలు చేయడం విస్మరించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, రేవా గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రఫి, వడ్డెబోయిన శ్రీనివాస్, బలాష్టి రమేష్, మురళీధర్‌స్వామి, మురళీకృష్ణ, కళ్లెం వీరారెడ్డి, సంజీవరెడ్డి, ఆయా సంఘాల నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులను కాపాడాలి

### అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

**కొత్తగూడెం, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని బుధ వారం ఘనంగా నిర్వహించారు. వినియో గదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్‌ను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ, కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాల న్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్, మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగ దారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపా రస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు.

## మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో అల్వాల నర్సింగరావుకు సన్మానం

*బచ్చన్నపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలమేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన అల్వాల నర్సింగరావును బుధవారం మెకానిక్ యూనియన్ అధ్యక్షులు,



మాజీ ఎంపిటిసి కర్నాల వేణుగోపాల్, ఉపాధ్యక్షులు ఎండి చెక్కు, కోశాధికారి మేక యాదగిరి, సభ్యులు ఆరేరాము, క్రాంతికుమార్, తందల భాస్కర్, నవీన్ కుమార్, రక్షణ భాస్కర్, కుమారస్వామి, నాగరాజు, అనిల్ కుమార్, అజయ్ తదితరులు ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ అల్వాల నరసింహారావు మాట్లాడుతూ స్థానిక ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండిసేవ చేసి ఆదర్శంగా ఉంటానని అన్నారు. సన్మానించిన మెకానిక్ యూనియన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నర్మెట విద్యార్థినికి తెలంగాణ సాహిత్య అకాడమీ ఆహ్వానం

*నర్మెట, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థిని అభినిష 8వ తరగతి తెలంగాణ సాహిత్య అకాడమీ ఆహ్వానం అందినట్లు



పీజీహెచ్ఎం నీలంవేణు బుధవారం తెలిపారు. గత నవంబర్ బాలల దినోత్సవం సందర్భంగా అకాడమీ చిన్నారులకు కథా రచనపోటీలను నిర్వహించగా అభినిష ప్రత్యేక బహుమతిని గెలుపొందింది. రాష్ట్రస్థాయిలో ఎంపికైన బాలల కథలను బాలల ప్రపంచంపేరుతో అకాడమీ ముద్రించిన పుస్తకాన్ని ఈనెల 27న రవీంద్రభారతిలో ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అభినిషకు ఆహ్వానం అందిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినిషను అభినందించారు.

## తమ్మడపల్లి కాంగ్రెస్‌పార్టీ గ్రామకమిట ఎన్నిక

*బచ్చన్నపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి గ్రామ గ్రామాన తిరుగుతూ కార్యకర్తలను కలుస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. ఈ సందర్భంగా తమ్మడపల్లి గ్రామంలో కార్యకర్తలు అందరు కలిసి జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, బచ్చన్నపేట మండల ఇంచార్జ్ బండకింది హరిబాబుగౌడ్, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, బాలకిషన్ గౌడ్, గుర్రపు బాలరాజు ఆదేశాల మేరకు తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సానిక రాజును ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పయ్యావుల రాజు, బొడిగం లింగారెడ్డి, గౌరవ అధ్యక్షుడుగా కంసాని బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోలకొండ రాజయ్య, కంసాని మధుసూదన్ రెడ్డి, కోశాధికారిగా కొడుదుల విజయ్, కార్యదర్శిగా దొమ్మాట సిద్ధులు, బాదం ఆంజనేయులు, దొమ్మట నరసయ్య, మహిళా అధ్యక్షురాలుగా పిల్లి సువర్ణ, యూత్ అధ్యక్షుడిగా మేకల నరేష్, యూత్ ఉపాధ్యక్షులుగా బాదం మల్లేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా నూక అమర్, బాదం రాజశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి ముందుండి కృషి చేస్తానని, గత ఎంపీ ఎన్నికలలో ఏ విధంగా మెజార్టీ వచ్చిందో అదేవిధంగా రాబోయే ఎన్నికలలో మెజార్టీ వచ్చే విధంగా కార్యకర్తలను కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లి, పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## గండిరామారం పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

*నర్మెట, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలోని గండిరామారం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈనెల 22న



జరగవలసిన ప్రమాణ స్వీకారోత్సవం సర్పంచ్ బంధువు మృతిచెందడంతో వాయిదా పడింది. కాగా, ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో కావ్య శ్రీనివాసన్ సర్పంచి చెవుల కుమార్, ఉపసర్పంచ్ జీనికనవీన వార్డు సభ్యులు జాల ప్రశాంత్, పెల్లి శివ, జీనుక ఉప్పలయ్య, బోడుక వినోద్‌కుమార్, చామంతుల సాంబరాజు, కంబాల మంజుల, గద్దల శోభ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకట మల్లికార్జున్, కార్యదర్శి నరేష్, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్య పరిష్కారానికి కృషిచేస్తా

*బచ్చన్నపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

గొపాల్ నగర్ గ్రామ ప్రజల సమస్య పరిష్కారంకోసం కృషి చేస్తానని గొపాల్‌నగర్ గ్రామ సర్పంచ్ పెరబోయిన కళ్యాణి పరుషరాములు అన్నారు. గోపాల్‌నగర్ గ్రామంలో బేడ బుడగ జంగాల కాలనీలో నీళ్ల లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు సర్పంచ్ పేరబోయిన



కళ్యాణి పరుశురాములకు తెలియజేయడంతో, మీకు నీళ్ల సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. హామీలో భాగంగా కాలనీలో ఉన్నబోరుకు మరమ్మతులు చేయించి బోరుమోటారును ఫిట్టింగ్ చేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షంవ్యక్తం చేస్తూ సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశురాములకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశురాములు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నికలలో ప్రతీవాడ తిరిగినప్పుడు తన దృష్టికి వచ్చిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చూపుతామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న తమకు ఫోన్ చేసి చెప్పిన లేక సంప్రదించిన పరిష్కారం మార్గం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ చింతల కర్ణాకర్, వార్డు మెంబర్లు వద్ది క్రాంతి, పస్తం లలిత, తూర్పాటి జానీ, చింతల లక్ష్మీ,నాయకులు పర్వతం నర్సింహులు, బొమ్మ నర్సింహులు, ఎద్దు రమేష్, గుర్రపు రమేష్ ,పస్తం రమేష్,పస్తం జలంధర్, సిరిగిరి ఎల్ల స్వామి, మాదర్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కేసు విషయంలో ఏసీపీ దర్యాప్తు

*బచ్చన్నపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

ఎస్సీ ఎస్టీ కేసు విషయంలో ఏసిపి పండరి చేతన్ నితిన్ దర్యాప్తు చేపట్టారు. బుధవారం బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ తాటిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అతని భార్య దాదిరెడ్డి భవానిరెడ్డి, ఆటో డ్రైవర్ షాదుల్లాపై నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు దళిత మహిళలు ఇచ్చిన ఫిర్యాదుపై ఏసీపీ పండరి చేతన్ నితిన్ దర్యాప్తు నిర్వహించారు. వారివెంట సీఐ అబ్బయ్య, ఎస్ఐ హమిద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.






## వరకట్నం వేధింపు కేసులో నలుగురు అరెస్ట్

*బచ్చన్నపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

వరకట్నం వేధింపుకేసులో నలుగురిని అరెస్టు చేసినట్టు ఏసిపి పండరి



చేతన్ నితిన్ తెలిపారు. సాల్వాపూర్ గ్రామానికి చెందిన గూడెపు వాణిశ్రీ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయంలో మృతురాలైన గూడెపు వాణిశ్రీ మామ గూడెపు సత్తయ్య, అత్త గూడెపు రాజమణి, భర్త గూడెపు అజయ్, మరిది గూడెపు మహేష్ కలిసి వరకట్నం వేధింపులకు గురిచేయడం ద్వారానే ఆత్మహత్య చేసుకుంది అనే ఈ నలుగురి నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ అబ్బయ్య, ఎస్ఐ హమీద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినియోగదారులు వ్యాపారస్తుని మాటలతో మోసపోవద్దు

### -అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

*సంగెం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

వినియోగదారుడు వ్యాపారస్తుని మాటలతో మోసపోవద్దని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని సంఘం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమాజ సేవకులు పులి రాజశేఖర్ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు, చట్టాలు బాధ్యతలు, పరిష్కార మార్గాలు అనే అంశంపై తొమ్మిది, పదవ తరగతుల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులతో పాటు సర్టిఫికెట్స్ అందజేశారు. వ్యాసరచన పోటీల్లో భాగంగా కస్తూర్బా పాఠశాల విద్యార్థిని బి రక్షిత ప్రథమ బహుమతి సాధించగా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి చరణ్ రెండో బహుమతి సాధించి సంగెం మండలానికి ఉత్తమ విద్యార్థులుగా నిలిచారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ వ్యాపారస్తుల వద్ద వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసే ముందు తగు జాగ్రత్తలు వహించాలని, నేడు సమాజంలో వ్యాపారం అనేది మోసపూరితంగా మారిపోయిందని ఎవరు మోసగాల్లో ఎవరు నిజాయితీపరులో ఎవరిని నమ్మాల్లో ఏం తెలియకుండా పోయిందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారుడు తెల్లవారు లేస్తే వ్యాపారస్తుల చేతిలో మోసపోక తప్పడం లేదని, మనం తాగే మంచినీరు నుంచి మొదలుకుంటే ఆహార పదార్థాల వరకు అన్నీ కల్తీ అయిపోతున్నాయని బజారులో ఏ వస్తువు కొన్న వినియోగదారులు అత్యంత జాగ్రత్త వహించాలని వ్యాపారస్తుడు కళ్ళే బొల్లి మాయ మాటలతో వినియోగదారున్ని బోల్తా కొట్టిస్తుంటాడని అలాంటి వారి మాటలను నమ్మి మోసపోకూడదని వస్తువు ఖరీదు చేసిన తర్వాత రసీదు తప్పకుండా తీసుకోవాలని వ్యాపారస్తుడి చేతిలో మోసపోయామని తెలియగానే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పౌరుడు తమ హక్కుల తో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, వినియోగదారుల సంఘాలు గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించాలని ఆమె తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు హక్కులు చట్టాలపై అవగాహన కల్పిస్తే బాల్యం నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉంటారని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు జిల్లా కోఆర్డినేటర్ పులి రాజశేఖర్, గైడ్ ఉపాధ్యాయులు తాటిపాముల రమేష్, కస్తూర్బా పాఠశాల పి ఈ టి పద్మ, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## యేసు క్రీస్తు బోధించిన శాంతి మార్గంలో నడవాలి

**-వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు**

**-వివేకానందలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు**

కాటారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



యేసు క్రీస్తు బోధించిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని క్రిస్మస్ చెట్లు, రంగురంగుల నక్షత్రాలు, బెలూన్‌లతో సుందరంగా అలంకరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..పండుగలు మన మధ్య ఐక్యతను, ప్రేమను పెంచుతాయని, యేసు క్రీస్తు బోధించిన శాంతి, కరుణా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు. చిన్నారులు శాంటా క్లాజ్ వేషధారణలో అలరించారు. 'జంగిల్ బెల్స్' పాటలకు విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు క్రిస్మస్ గీతాలను(క్యారల్స్) ఆలపించి, పండుగ విశిష్టతను తెలియజేశారు. అనంతరం శాంటా క్లాజ్ పిల్లలకు చాక్లెట్లు, బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయురాలు వలుస వందన, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ని ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్‌బాబు

కాటారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

కాటారం మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పూసల శశికాంత్ ఆధ్వర్యంలో చేపట్టిన నూతన సంవత్సరం 2026కు సంబంధించిన క్యాలెండర్‌ను బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు,కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీకి సబంధించిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-వ్యక్తిగత వివరాలను ఎవరికిపడితే వారికి తెలుపవద్దు..**

**-'షీ' టీమ్ జయశంకర్ భూపాలపల్లి ఎస్పై ఫజల్ ఖాన్**

**-వివేకానందలో విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు**

కాటారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలను ఎవరికిపడితే వారికి తెలుపవద్దని 'షీ' టీమ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పై ఫజల్ ఖాన్ వివరించారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని వివేకానంద పాఠశాలలో విద్యార్థులకు 'షీ' టీమ్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సైబర్ నేరాలు, సెల్‌ఫోన్‌ల వాడకం పట్ల జాగ్రత్తలు, మాదక ద్రవ్యాలు వాటి దుష్ప్రరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్ వాడకం పట్ల బ్యాడ్, గుడ్ టచ్ పట్ల మనకుండే సమస్యలను వెంటనే తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. అపరిచిత వ్యక్తులైనా, పరిచిత వ్యక్తులైన ఎవరితో పడితే వారితో ద్విచక్రవాహనాలపై ప్రయాణం చేయరాదని తెలిపారు. ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు నేరుగా '100' నెంబరు లేదా 1936కి డయల్ చేయవచ్చునని, అందుకు ఫోన్‌లో బ్యాలెన్స్ కూడా ఉండనక్కర లేదని, ఫోన్ ఉపయోగించేటప్పుడు మనకు తెలియకుండానే మన ఫోటోలు(డీపి) ఇతరుల మొబైల్‌లోకి ఫీడ్ చేసుకోవచ్చని, తద్వారా అనేక పద్ధతుల ద్వారా మనలను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు కూడా దండుకుంటారనే తగు జాగ్రత్తలు తీసుకోకపోతే జీవితంలో భారీ మూల్యం చెల్లించుకుంటామని 'షీ' సేఫ్ ద్వారా మనం రక్షణ పొందవచ్చునని తెలిపారు. మాయమాటల ద్వారా పిల్లలను కిడ్నాప్ చేసి డబ్బులు వసూలు చేసుకుంటారని, పిల్లలను విదేశాలకు అమ్ముకుంటున్నారని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా 'షీ' టీమ్ ఎస్పై ఫజల్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, కానిస్టేబుల్ శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయురాలు వలుస వందన, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీటీ రోడ్ల మంజూరు పట్ల మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

కాటారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



మంథని నియోజకవర్గ పరిధిలో గల కాటారం సబ్ డివిజన్‌లోని కాటారం, మల్హర్‌రావు, మహాముత్తారం, మహాదేవపూర్, పలిమెల మండలాల్లో బీటీ రోడ్ల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కాటారం సబ్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మహాముత్తారం మండలంలో జడ్పీ రోడ్ నర్సింగాపూర్ నుండి పాత రేగులగూడెం వరకు రూ.2.30కోట్లు, పిడబ్ల్యు రోడ్ కాటారం నుండి సబ్‌స్టేషన్‌పల్లి వయా దుబ్బగూడెం వరకు రూ.3కోట్లు, మల్హర్‌రావు మండలం వల్లెంకుంట నుండి మానేరు వరకు రూ.1.80కోట్లు, మహాదేవపూర్ నుండి గోదావరి వయా ఫకీర్ వాడ రూ.3కోట్లు, పీడబ్ల్యు రోడ్ నుండి గోదావరి వయా పలిమెలకు రూ.3.24కోట్లు, ఆర్అండ్‌బి రోడ్డు సుబ్బయ్యపల్లి నుండి ఆర్అండ్‌బి రోడ్డు ప్రతాపగిరి వరకు 3.50కోట్లు, బీటీ రోడ్డు బెగులూర్ నుండి గోదావరి వయా హనుమాన్ టెంపుల్ వరకు రూ.2.50కోట్లు సిఆర్ఆర్ గ్రాంటు నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మంజూరైన బీటీ రోడ్లకు సంబంధించిన గ్రామాలలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగని కలెక్టర్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం ఎలా అన్న విషయాలను క్రీస్తు బోధనలు తెలియచేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, పరస్పర సౌహార్దంతో, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షి ంచారు.



## ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో గ్రామ పాలకులకు ఘన సన్మానం

కాటారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



కాటారం గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పంతకాని సడవలి, ఉపసర్పంచ్ కొండగొర్ల బానయ్య, వార్డు మెంబర్లు కొండ రాజమల్లు, కొండ రాము, కొండపర్తి జ్యోతి, కొర్ర శ్రీకాంత్‌లను కాటారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఒలపు రాజబాబు ఆధ్వర్యంలో సంఘ సభ్యులంతా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి పూల బోకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ముదిరాజ్ కుల సంఘం సభ్యులు అందరూ సన్మానించడం సంతోషంగా ఉందని, వీరు నిర్మించ తలపెట్టిన పెద్దమ్మ గుడి నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలందరికీ, గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కాటారం గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ఒక సేవకుడిలాగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు వోలపు రాజబాబు, సంఘ సభ్యులు జోడు శ్రీనివాస్, జోడు సత్యనారాయణ, సిరిసిల్ల నరేష్, బొంతల సంతోష్, అట్లెం పోచయ్య, జోడు శ్రావణ్, శేఖర్, సుమన్, సమ్మయ్య, రాజయ్య, రాజు, వెంకటేష్, దివాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గుల వాగు ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల

**-పాల్గొన్న ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్**

మల్హర్‌రావు, డిసెంబర్ 24, ప్రభాతవార్త



మల్హర్‌రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల బొగ్గులవాగు ప్రాజెక్ట్ నుండి రబి సీజన్ వరి సాగుకు బుధవారం ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులకు నీటి అవసరమైన మేరకు పొదుపుగా వాడుకోవాలని నీటిని వృధా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రైతుపై ఉందని అన్నారు. ఉప సర్పంచ్ వేల్పుల రమేష్, వార్డు సభ్యులు మెరుగు శ్రీనివాస్, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మీక తనిఖీ**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీజిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందే ఉద్దేశంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పరిసరాల శుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణ విధానం తదితర అంశాలను జిల్లా ఎస్పీ గారు సమగ్రంగా పరిశీలించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు స్నేహపూర్వక వాతావరణం కల్పించడంతో పాటు, త్వరిత న్యాయం, పారదర్శక సేవలు అందేలా ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష  ్యమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఈ సందర్భంగా తెలిపారు.

## కోతుల బెడద నివారణకు బొమ్మన మల్లారెడ్డి భారీ విరాళం

**-ఆదర్శంగా నిలిచిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్**

**-కాటారంలో కోతుల సమస్య పరిష్కారానికి ముందడుగు..**

**-రూ.50వేలు ప్రకటించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్**

కాటారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



కోతుల బెడదకు చరమగీతం పాడదాం..చేయి చేయి కలుపుదాం అంటూ కోతుల బెడద నివారణకు కాటారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మన మల్లారెడ్డి రూ.50వేలు భారీ విరాళం ప్రకటించారు. దీంతో కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో కోతుల సమస్య పరిష్కారానికి ముందడుగు పడ్డట్లు అయ్యింది. మాజీ మార్కెట్ కమిటీ మల్లారెడ్డి ఉదారతతో గ్రామ అభివృద్ధికి అందరూ తోడ్పాడలని కాటారం నూతన పాలక వర్గం పిలుపునిచ్చింది. సామాజిక బాధ్యత చాటుకున్న మల్లారెడ్డికి సోషల్ మీడియా వేదికగా ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా గారెపల్లికి చెందిన లక్ష్మీ గణపతి మోడ్రన్ రైస్‌మిల్ ప్రోప్రేటర్ కొట్టే శంకరయ్య, అనంతుల రమేష్ బాబు కోతుల బెడద నివారణకు తన వంతుగా రూ.2వేలు ఒకొక్కరి చొప్పున ప్రకటించారు. ఇదేవిధంగా తమకు తోచినంత సాయంగా కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఉద్యోగస్తులు, వ్యాపారస్థులు, సామాన్య ప్రజానీకం, రైతులు, కుల సంఘాల ప్రతినిధులు తోచినంత సహకరి ంచాలని నూతన పాలకవర్గం తరపున విన్నవిస్తున్నట్లు తెలియజేశారు.

## వ్యతిరేకంగా పనిచేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు

**-మండల అధ్యక్షుడు రమేష్**

చెన్నారావుపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే ఎవరిని ఉపేక్షించేది లేదని మండల పార్టీ అధ్యక్షుడు సిద్ధన రమేష్ అన్నారు. చెన్నారావుపేటలో గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా కొంతమంది వ్యక్తులు అధిష్టానం ఆదేశాలు ధిక్కరించి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారన్నారు. గ్రామ కాంగ్రెస్ నాయకుల నిర్ణయం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు పలువురిని సస్పెండ్ చేస్తున్నామన్నారు.వీరిలో కంది నారాయణ రెడ్డి, నన్నెబొయిన రమేష్ యాదవ్, సాధు మధు సుధన్, రెడ్డి ఎనగందుల జయేందర్ రెడ్డి, చిట్టే రవి కుమార్, ధోని కమలమ్మ, చేవ్వ వెంకన్న లు ఉన్నారన్నారు. అలాగే మండలంలోని ఎల్లయ్య గూడెం గ్రామంలో ఇలానే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిని సస్పెండ్ చేయడం జరిగిందని గ్రామ పార్టీ అధ్యక్షుడు భూష బోయిన రమేష్ తెలిపారు. సస్పెండ్ అయిన వారిలో చిప్ప ఈశ్వర్, బత్తిన వీరన్న, మంచాల శ్రీనివాస్, మంచాల సదయ్య, సౌరపు సాంబరాజు ఉన్నారన్నారు. ఇకపై పార్టీతో వీరికి ఎలాంటి సంబంధం లేదన్నారు.



## గీతాంజలిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త



గీతాంజలి పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు హాజరైన గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు పట్టణంలోని గీతాంజలి డిజీ ప్రైమరీ పాఠశాలలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఏసు క్రీస్తు వేశాదారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు మాట్లాడుతూ ప్రేమ, దయా,శాంతి అందరి ప్రజల సంక్షేమమే ద్యేయంగా కావాలని ఆ ఏసు క్రిస్తు బోధించిన సూక్తులు నేడు ప్రపంచాన్ని నడిపించడంలో అడుగు జాడలు అయ్యాయని కొనియాడారు.అందరి జీవుల హితమే సమాజ హితం గా ఏసు క్రిస్తు నాటి నేటి సమాజానికి బాట వేశారని ప్రశంసించారు. ప్రేమ తో జయించలేనిది ఈ లోకంలో ఏది లేదని చెప్పిన మహనీయుడు ఏసు క్రీస్తు అని శ్లాగించారు. ఏసు భోదనలు ఆచరనీయమని, అన్స రనీయమని స్పష్టంచేశారు. గీతాంజలి విద్యా సంస్థల డైరెక్టర్ వేముల పల్లి జయశ్రీ, పాఠశాల ప్రిన్సి పాల్ మిధున్, కార్యక్రమం ఇంచార్జ్ లు జాగృతి, వాజిత,,ప్రియాంకా, ఉపాధ్యాయినీలు ఆస్య, కుండె అనిత, పల్లె రాధిక, నూకల నాగలక్ష్మి,దేవిక, కావ్య, ప్రతిభ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## కష్టపడిన పని చేసిన నాయకులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

ఖానాపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని నర్స ంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఖానాపురం మండలంలో స్వల్ప ఓట్లతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ ఆగడాలను తట్టుకొని పోలీసులు అధికారులు అధికార పార్టీ అనుకూలంగా పనిచేసినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గ్రామాలలో వీరోచితంగా పోరాటం చేశారన్నారు. గ్రామాలలో మార్పు మొదలైంది అధికార కాంగ్రెస్ పార్టీకి గ్రామాలలో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందన్నారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో ఓటమిపాలైన అభ్యర్థులను ప్రజలు తప్పక ఆశీర్వదిస్తారు. మరింత ధైర్యంతో ఆదే పోరాట స్ఫూర్తితో గ్రామాలలో ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా సూచించారు. మాజీ ఓడిసిఎంఎస్ ఛైర్మెన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, సర్పంచ్లు,వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10టివీ సమ్మేళనంలో పాల్గొన్న సర్పంచ్ ప్రవీణ్‌నాయక్

బయ్యారం,డిసెంబర్24,ప్రభాతవార్త:



తెలంగాణలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు 10టీవీ సర్పంచ్‌ల సమ్మేళనం హైద్రాబాద్‌లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రవీణ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. గ్రామ స్వరాజ్యం సమ్మేళనంలో భాగస్వాములు అయిన భూక్య ప్రవీణ్‌నాయక్‌ను 10టీవీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి మెమోరాండం ఇచ్చినట్లు ప్రవీణ్‌నాయక్ తెలిపారు. ఈ వేడుకలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు చేతుల మీదుగా మెమోంటో స్వీకరించినట్లు ప్రవీణ్‌నాయక్ మీడియాకు తెలిపారు.

## కుష్టువ్యాది నియంత్రణలో భాగస్వామ్యం కావాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్24,ప్రభాతవార్త:



కుష్టువ్యాది నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు, సెంట్రల్ అబ్జర్వర్ జయంత్‌లు అన్నారు. బుధవారం మహబూబాబాద్ యుపిహెచ్ పరిధిలో గుమ్మనూరు సబ్ సెంటర్‌లోని ఇటుక బట్టీవద్ద క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో,ఆశాలు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి స్పర్శలేని మచ్చ ఉన్నట్లైతే అదేవిధంగా రాగివర్ణం గల మచ్చలు ఉన్నట్లైతే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, వైద్యాధికారిని సంప్రదించాలన్నారు. జిల్లాలో ఈ నెల 31వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, డిపిఎంఓ వాలియా, డాక్టర్ మౌనిక, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం వంటి విలువలను ఆయన బోధనలు మనకు తెలియజేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రతి ఒక్కరిపై ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ఆకాంక్షి  ంచారు.

# క్రిస్మస్ వేడుకలకు హాజరైన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

ములుగు జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని డి ఎల్ ఆర్ గార్డెన్ లో బుధవారం నిర్వహించిన క్రిస్టమస్ సెలబ్రేషన్స్ 2025 వేడుకలకు ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మన మతాన్ని మనం అనుసరిస్తూ పరమతాన్ని కించపరచకుండా గౌరవించు కోవాలని అన్నారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషమని, ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగని అన్నారు జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, పరస్పర సౌహార్దంతో, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్ మతానికి చెందిన వారికి, జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా క్రిస్టియన్ సంఘం వారు తెలిపిన సమస్యలు పరిష్కరిస్తామని వారు అడిగిన చర్చిల మరమ్మత్తు నిర్మాణాలకు ప్రహరీ నిర్మాణాలకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని తెలిపారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి కార్యాలయ ప్రాంగణంలో కోటి 50 లక్షల రూపాయలతో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సర్దార్ సింగ్, పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ఆయా మండలాల పాస్టర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్.**

**మల్లంపల్లి మండల కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం.**





**మల్లంపల్లి ప్రభాత వార్త.** ఆదార్ సేవలను మల్లంపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ సూచించారు. ఈ మేరకు బుధవారం మల్లంపల్లి మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన ఆధార్ సేవా కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా మల్లంపల్లి మండల ప్రజలు ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి, బయోమెట్రిక్ అడ్రస్, మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోవడానికి ములుగు జిల్లా కేంద్రం కి రావలసి వచ్చేదనీ, దీనితో ప్రజల ఇబ్బందులు గమనించి ఆధార్ సేవా కేంద్రం మంజూరు కి కృషిచేసిన ములుగు జిల్లా కలెక్టర్, మీ సేవ కమిషనర్ కి మల్లంపల్లి ప్రజల తరఫున, ఐటీ శాఖ తరపున ధన్యవాదములు తెలిపారు. ఆధార్ సేవ కేంద్రం నిర్వాహకుడు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల ఆధార్ సేవలను మల్లంపల్లి మండల ప్రజలకు అందించాలని ఆధార్ సంస్థ గైడ్లైన్స్ ప్రకారం సర్వీసులు అందించాలని, ఎటువంటి పొరపాటు లేకుండా దరఖాస్తు ఆన్లైన్ నమోదు చేయాలని అన్ని రకాల ఆధార్ నమోదుకు సంబంధించి ప్లే క్సీలు ఎల్లప్పుడు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మల్లంపల్లి ఎంపీడీవో యండి రహీముద్దీన్ , మల్లంపల్లి సర్పంచ్ ల్యాధ శ్యామ్ రావు పంచాయతీ కార్యదర్శి పోలురాజు, తదితరులు పాల్గొన్నారు. అధిక రుసుము వసూలు చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు

# మేడారం గ్రామస్థులకు చెక్కులు పంపిణీ

**మేడారం అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన గ్రామస్థులు.**

**భూములు ఇచ్చిన వారికి చెక్కులు అందజేసిన చేసిన మంత్రి సీతక్క.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న శాశ్వత అభివృద్ధికి మేడారం గ్రామస్థులు వారి భూములు ప్రభుత్వానికి ఇవ్వగా వారికి ప్రభుత్వం తరపున వారికి ములుగు కలెక్టరేట్ లో బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ చేయగా, మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని ఆ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ జాతర వివిధ రాష్ట్రాల నుండి కోట్ల మంది భక్తులు వస్తుంటారు అలాంటి జాతరలో శాశ్వత నిర్మాణాలు చేపట్టి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చేయాలనే మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు చేపట్టిన శాశ్వత నిర్మాణాల కోసం మేడారం గ్రామ ప్రజలు వారి భూములు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారికి భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్న చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వెంకటేష్ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గారు, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు గారు, మేడారం గ్రామస్థులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు




# కన్నెపల్లిలో సారలమ్మ దర్శనం చేసుకున్న మంత్రి సీతక్క

**గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తామని సూచన.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తాం అని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం కన్నెపల్లి గ్రామంలో వృద్ధులకు, గ్రామస్తులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దట్టమైన అడవి ప్రాంతమైన కన్నెపల్లి గ్రామంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దుప్పట్లు, స్వేటర్లు పంపినీ చేయడం జరుగుతుందని గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తామని గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, తహసిల్దార్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# కల్యాణలక్ష్మీ, షాది ముభారక్ చెక్కుల పంపిణీ

**ఏటూరునాగారం ప్రభాత వార్త.**



ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమములో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలసి కన్నాయిగూడెం మండల పరిధి లోని 10 మంది, ఏటూరు నాగారం మండల పరిధిలోని 28 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఏటూరునాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద ఉన్న బి ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మండల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో జాతీయ వినియోగదారుల దినోత్సవం

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**



కమిషనర్ సివిల్ సప్లయిస్, హైదరాబాద్ ఆదేశాల మేరకు జాతీయ వినియోగదారుల దినోత్సవం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్, ములుగు నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, వినియోగదారుల పరిరక్షణ చట్టం ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది , ప్రతి వినియోగదారు తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని, ఏవైనా మోసాలు లేదా అన్యాయాలు జరిగినప్పుడు సంబంధిత అధికారులకు లేదా వినియోగదారుల ఫోరంను సంప్రదించాలని పేర్కొవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పౌర సరఫరాల అధికారి ఫైసల్ హుసైని, జిల్లా మేనేజర్ రాంపతి , పిడి డిఆర్డిఓ ములుగు శ్రీనివాస్, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు మల్లయ్య హాజరై ప్రసంగించారు.

# చికిత్స పోందుతూ ఒకరి మృతి.

**మొగుళ్లపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త :**

చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన కాలాస మహేందర్ (42) కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. మహేందర్ షుగర్ వ్యాధితో భాదపడుతూ జీవితం పై విరక్తి చెంది బుధవారం ఉదయం ఇంట్లో ఉన్న దూలానికి ఉరి వేసుకోని వేలాడుతుంగా గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం జమ్మికుంటలోని ప్రభుత్వ అస్పతికి తీసుకెళ్లగా చికిత్స పోందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# మా నాయకులు గెలిస్తే హేమాచలుని చెంతకు వస్తాం

### కలినడకతో బయలుదేరిన యువకులు.

**మంగపేట డిసెంబర్24, ప్రభాతవార్త.** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమ నాయకురాలు ఎటురునాగారం మేజర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా కాకులమర్రి శ్రీలత గెలుస్తే మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహ స్వామి ఆలయానికి కలనడక న వస్తామని మొక్కుకోవడంతో తమ కోరిక తీరిందని తమ నాయకురాలు కాకులమర్రి శ్రీలత సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా బుధవారం పాదయాత్రగా వారు బయలు దేరారు. వారికీ కమలాపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తూక్కని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాదరంగా ఆహ్వానించారు కాకులమర్రి శ్రీలత లక్ష్మీనరసింహారావు ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీకి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా లక్ష్మణ్ బాబు అభిమానులు కుదురుపాక రాజేష్, బాసాని శేఖర్ ఏటూరునాగారం గ్రామపంచాయతీ కి నూతనంగా ఎన్నుకోబడిన వార్డ్ మెంబర్లు అంగాల వీరన్న, గంప సాయి కిరణ్ లు ఏటూరు నాగారం ఓడగూడం శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయం నుండి మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేసిన సందర్భంగా వారు



కమలాపురం చేరుకోగానే తుక్కాని శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తున్న యువకులని కమలాపురం అమరవీరుల స్తూపం వద్ద శాలువాతో సత్కరించి వారికి మద్దతు తెలుపుతూ వారితో పాటు ఊరేగింపుగా కమలాపురం ఇప్ప చెట్టు వరకు పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుర్బాన్ అలీ, పప్పు వెంకట్ రెడ్డి, గోస్కుల లక్ష్మి,యలవర్తి శ్రీనివాసరావు, ఛీకుర్తి సుధాకర్, ఈదునూరు రవీందర్, మండల రవీందర్, యాదాండ్ల రాజయ్య, గుడిసేవ నాగేశ్వరరావు,పగడాల వెంకటరెడ్డి, గోమాస చంద్రావు, గద్దల రఘు, ఇట్టపైన సాంబయ్య, సామిల్, పంపన పార్వతి, గుగులోతు తిరుపతమ్మ, ఝాన్సీ రాణి, తుక్కాని లక్ష్మి తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శరవేగంగా రహదారి విస్తరణ పనులు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని 163 వ జాతీయ రహదారి నుండి రాఘవపట్నం ద్వారా మేడారం రహదారిని కలిపి రహదారి విస్తరణ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. గురువారం రాఘవపట్నం సర్పంచ్ కోరం రామ్మోహన్ కొబ్బరికాయ కొట్టి రహదారి విస్తరణ పనులను పూజా కార్యక్రమంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామ్మోహన్ మాట్లాడుతూ, మూడు కిలోమీటర్ల దూరం సుమారు 7 కోట్ల50 లక్షల వ్యయంతో, ఈ రహదారి విస్తరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జాతర నిర్వహణ వరకు తాత్కాలికంగా విస్తరించి అనంతరం శాశ్వత విస్తరణ పనులను ప్రారంభిస్తారని అన్నారు. అంతేకాక మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ రహదారిని డబుల్ లైన్ రహదారిగా నిర్మించి సెంట్రల్ లైటింగ్ తో విస్తరిస్తే మరింత బాగుంటుందన్న ఆలోచనతో ఉన్నారని గేయాన్ని మరింత పెంచి ఈ పనులను పూర్తి చేసేందుకు కార్యచరణ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, గుత్తేదారి సూరపనేని నాగేశ్వరావు,ఉప సర్పంచ్ సుదీర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కంటెం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారినీ ఆశీర్వధించిన రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క

మంగపేట డిసెంబర్24, ప్రభాతవార్త.



మంగపేట మండలం లోని చుంచుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బొచ్చు వెంకన్న,సమత ల దంపతుల కుమార్తె విజేత ను ఆశీర్వధించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. మంత్రి రావడంతో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున రారాలి వచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి,రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డితో పాటుగా జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే డా తెల్లం వెంకట్రావ్



**వెంకటాపురం ప్రభాతవార్త** ప్రజా ప్రభుత్వం నిరుపేద ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయం లో శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ మబారక్ చెక్కుల పంపిణీ బుధవారం చేశారు. మండలంలో 59 మంది లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి, వివిధ గ్రామపంచాయతీ సర్పంచ్ లు, తహశీల్దార్ వేణు గోపాల్, సొసైటి మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు చిడెం శివ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్,సీనియర్ నాయకులు బాలసాని వేణు, మన్యం సునీల్ ,చిట్టెం సాయి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కేఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్ లకు సన్మానం

**మొగుళ్లపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కటంగూరి రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మొగుళ్ళపల్లి మండలం వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లకు మరియు ఉప సర్పంచ్ లకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం ఆకినపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్‌లకు మరియు ఉప సర్పంచ్ లకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని సూచించారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కే ఎస్ ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ..గ్రామీణాభివద్ధే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని, ప్రజాప్రతినిధులకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కటంగూరి శ్రీరామ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతి రెడ్డి, మాజీ సర్పంచ్ శిరీష రెడ్డి, సేవాదళ్ సభ్యులు, కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

# పసర చౌరస్తాలో రహదారుల విస్తరణ

గోవిందరావుపేట ప్రభాతవార్త.



పసర చౌరస్తా నుంచి మేడారం జాతర సందర్భంగా ట్రాఫిక్ రద్దీ నుండి తట్టుకునేందుకు వీలుగా గురువారం చౌరస్తా విస్తరణ పనులను సర్పంచ్ సుమలత పసర పోలీస్ స్టేషన్ రెండవ ఎస్. ఐ. నాగరాజులు ప్రారంభించారు. సందర్భంగా సర్పంచ్ సుమలత, ఎస్సై నాగరాజులు మాట్లాడుతూ,పసర నార్లాపూర్, పసర లింగాల వెళ్లే రహదారులో, వచ్చే భక్తులకు మేడారం మహా జాతర ఇప్పుడే నడుస్తుందా అన్నట్టుగా ప్రతిరోజు వాహనాలు ప్రజలు రద్దీగా ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా వాహనాల రద్దీని, తట్టుకునే విధంగా రహదారి విస్తరణ పనులను శరవేగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పసర రామాలయం గుడి నుండి విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు ఈ విస్తరణ పనులకు వ్యాపారులు, ప్రజలు సహకరించాలని సర్పంచ్, ఎస్ ఐ నాగరాజు కోరారు.

# బొల్లెపల్లికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ సీతారాం

గోవిందరావుపేట ప్రభాతవార్త.



ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం గెలిచిన వెంటనే వీధిలైట్లు వేస్తానని చెప్పిన నూతన సర్పంచి సీతారాం నాయక్ తన కార్యాచరణను ప్రారంభించారు. బుధవారం మండలంలోని లక్నవరం పంచాయతీ బొల్లేపల్లి గ్రామంలో నూతన సర్పంచ్ బానోత్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో వీధిలైట్లను స్వయంగా నిర్మించి వెలిగించి గ్రామ ప్రజలకు చూపించారు. తనను గెలిపించి నందుకు పేరుపేరునా గ్రామ ప్రజలకు పదేపదే ధన్యవాదాలు తెలుపుతూ ఇచ్చిన హామీలను వరుస క్రమంలో అమలుపరుస్తానని ఎక్కడ వెనక్కి తగ్గేదే లేదని అన్నారు. తన చేతనైన మేరకు తక్కువ నిధులతో ఎక్కువ అభివృద్ధి సాగే విధంగా కార్యాచరణను రూపొందిస్తున్నానని గ్రామంలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయి



**భూపాలపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త** క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీలోని డాక్టర్ బీఆర్. అంబద్కర్ క్రీడా మైదానంలో వార్షిక క్రీడా పోటీలలో భాగంగా రీజియన్ స్థాయి అథ్లెటిక్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కీడలు కేవలం ఆనందం మాత్రమే కాదని, మన ఆరోగ్యానికి, శరీరక ధృడత్వాకి పట్టుదలకి మంచి మార్గమన్నారు. అనంతరం సింగరేణి రెస్క్యూ టమ్ 21 పథకాలు సాధించడచాలా ఆనందనీయమన్నారు. ప్రతీ ఒక్కరు ఇదే క్రీడాస్ఫూర్తిని కొనసాగిస్తూ సింగరేణికి పేరు తీసుకరావాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి శావణ్ కుమార్ తదితులు పాల్గొన్నారు




## మల్టీఆర్గన్ ఫెయిల్యూర్ ప్రమాద బాధితుడిని కాపాడిన మెడికవర్ వైద్య బృందం



ప్రభాతవార్త సుబేదారి:

:వరంగల్‌లోని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు అత్యంత క్లిష్టమైన మరియు ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక రోడ్డు ప్రమాద బాధితుడిని తమ అసాధారణ వైద్య నైపుణ్యంతో కాపాడి పునర్జన్మ ప్రసాదించారు. తీవ్రమైన గాయాలతో, అపస్మారక స్థితిలో ఆసుపత్రికి వచ్చిన బాధితుడికి కుడి కాలికి ఖిఫ్లోటింగ్ నీ ఇంజరీఖి, ఎడమ చేతికి తీవ్రమైన ఫ్రాక్చర్, పక్కటెముకలు విరిగి ఊపిరితిత్తుల్లో రక్తం చేరడం్ల) వంటి అత్యంత సంక్లిష్ట సమస్యలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. విపరీతమైన రక్తస్రావం కారణంగా రోగి ఖిహైపోవోలెమిక్ షాక్ఖికు గురై, రక్తం గడ్డకట్టే సామర్థ్యం కోల్పోవడం (దీ।ది), శ్వాసకోశ వైఫల్యం (తిళిదీళీ) మరియు బహుళ అవయవాల పనితీరు దెబ్బతినడం (లీవీదీళీ) వంటి ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో మెడికవర్ హాస్పిటల్స్ నిపుణుల బృందం ఏకీకృత ఖిగోల్డెన్ అవర్ఖి ప్రోటోకాల్స్‌ను అమలు చేసి బాధితుడి ప్రాణాలను కాపాడడంలో విజయం సాధించింది. ఈ చికిత్స ప్రక్రియపై కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రత్న కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ.. "రోగి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్న సమయంలో మేము ఖిడ్యామేజ్ కంట్రోల్ ఆర్థోపెడిక్స్ఖి పద్ధతిని ఎంచుకున్నాము. మినిమల్లీ ఇన్వేసివ్ ఫిక్సేషన్ ద్వారా రక్తస్రావాన్ని అరికట్టి, విరిగిన ఎముకలను స్థిరీకరించడం ద్వారా రోగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం నుండి తప్పించగలిగాము," అని వివరించారు. ఈ చికిత్సలో భాగంగా రోగికి ఏకంగా 15 యూనిట్ల రక్త మార్పిడి చేయాల్సి వచ్చింది. ఐసీయూలో 22 రోజుల పాటు నిరంతర పర్యవేక్షణ అవసరమైన ఈ కేసులో, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శ్రావణ్ కుమార్ జోగు, క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ లక్షీ   ్మ దీపక్, మరియు ఎమర్జెన్సీ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ సాధకృష్ణల బృందం సమన్వయంతో పనిచేసింది. "మల్టీఆర్గన్ ఫెయిల్యూర్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా అత్యాధునిక లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్ మరియు నిరంతర వైద్య పర్యవేక్షణ వల్లే బాధితుడిని కోలుకునేలా చేయగలిగాము," అని వైద్య బృందం పేర్కొంది. వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ కేవలం వైద్య చికిత్స అందించడమే కాకుండా, అత్యాధునిక ట్రామా కేర్ మౌలిక సదుపాయాలు మరియు వివిధ విభాగాల వైద్యుల సమన్వయంతో సాధ్యం కాని దానిని సాధ్యం చేసి చూపింది. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు తాము నిరంతరం సిద్ధంగా ఉన్నామని, ఈ ఘనత తమ వైద్య బృందం యొక్క అంకితభావానికి మరియు ఆసుపత్రిలోని అంతర్జాతీయ స్థాయి వైద్య సదుపాయాలకు నిదర్శనమని మెడికవర్ యాజమాన్యం ప్రకటించింది.

## జనవరి ll న జరిగే ఓసీ సింహ గర్జనను విజయవంతం చేయండి



డిసెంబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:జాతీయ స్థాయిలో ఓసీ లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు రాష్టంలో కూడా అమలు చేయాలనీ ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డి డిమాండ్ చేసారు. మొదటి నుండి అన్ని రంగాలలో ఓసీ లకు వివక్షతో జరుగుతున్న అన్యాయాలపై జనవరి 11 న వరంగల్ లో తలపెట్టిన సింహ గర్జన ను విజయవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని అన్నారు. సింహ గర్జన కోసం ప్రతి ఓసీ బిడ్డా ఒక సైనికుడిలా పని చేయాలనీ పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ బాలసముద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఓసీ జేఏసీ కార్యాలయాన్ని సీనియర్ జర్నలిస్ట్ తుమ్మ శ్రీధర్ రెడ్డి ఓసి జేఏసీ రాష్ట్ర నాయకులు దుబ్బ శ్రీనివాస్ రాయపాటి వెంకటేశ్వరావు లు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశం లో ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్ లు మాట్లాడుతూ రెడ్డి వెలమ, వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి లతో పాటు రిజర్వేషన్ పొందని ఇతర సామాజిక వర్గాలు అనేక సంవత్సరాల పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం అగ్రకులాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించదని అన్నారు. అయితే ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా రెండు సంవత్సరాలు కాలాయాపన చేసిందని. అలాగే కావాలనే రిజర్వేషన్లపై కొందరు దుష్ప్రచారం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. ఓసిలంతా ఐక్యంగా ఉండి న్యాయమైన హక్కుల కోసం పోరాడవలసిన సమయం వచ్చిందని పోరాటాల గడ్డ వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో జనవరి 11 న లక్ష మందితో జరిగే భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలనీ పిలుపునీచ్చారు. అనంతరం జేఏసీ నాయకులు పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమలో ఓసీ జేఏసీ రాష్ట్ర నాయకులు రాము, నడివిల్లి వెంకటేశ్వరావు, అర్జుల కిషన్ రెడ్డి, చందుపట్ల నర్సింహ రెడ్డి. దొడ్డ మోహన్ రావు, వీరారెడ్డి. సంజీవ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ లు కృష్ణ మోహన్, పెద్దిష్, బుచ్చిరెడ్డి, జేఏసీ నాయకులు తోట సురేష్. జగన్ మోహన్ శర్మ , బ్రాహ్మణ సంఘ నాయకురాలు వాణి తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో ఆర్టీసీ కార్మికులు సేవా బావతో పని చేయాలి

ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

డిసెంబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:మేడారం జాతర 2026 సందర్భంగా రీజియన్ లోని వివిధ విభాగాలతో విడివిడిగా సమీక్ష సమావేశాలు నిర్వహించడంలో భాగంగా బుధవారం వరంగల్ రీజియన్ లోని సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్లు, సేఫ్టీ వార్డెన్లకు సమీక్ష సమావేశాన్ని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ నందు వరంగల్ రీజినల్ మేనేజర్ దర్శనం విజయభాను అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది మేడారం జాతర సందర్భంగా సేవా భావంతో పనిచేయాలని, జాతరకు సంబంధించిన పనులని త్వరితగతిన పూర్తి చేయాలని జాతర విధులలో పాల్గొని సిబ్బంది అందరికీ కావలసిన ఏర్పాట్లు, వారికి అందించవలసిన సేవలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సేఫ్టీ వార్డెన్లు మరియు సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్లను డిపోలలోనే డ్రైవర్ల అందరిని జాతర సందర్భంగా డ్రైవింగ్ చేయనప్పుడు అప్రమత్తంగా ఉండేటట్టుగా మెలకువలతో సన్నద్ధం చేయాలని తగు శిక్షణ



ఇవ్వాలని జాతర సందర్భంలో ఆర్టీసీ బస్సులు అన్నీ కూడా ఒకే లైన్లో వెళ్లడం ఎంతో ముఖ్యమని డ్రైవర్లందరూ క్రమశిక్షణతో బస్సులు నడపడానికి మరియు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందించడానికి తగు శిక్షణను ఇవ్వాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్), పి మహేష్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్), అకౌంట్స్ ఆఫీసర్ రవీందర్, పర్సనల్ ఆఫీసర్ డి. సైదులు, అన్ని డిపోల సేఫ్టీ వార్డెన్లు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్లు, ఏ డి పి డి సూపర్వైజర్లు పాల్గొనడం జరిగింది.

## బిజెపిలో చేరిన రంగయ్యపల్లి సర్పంచ్

భీమదేవరపల్లి: డిసెంబర్ 24 (ప్రభాతవార్త)

మండలంలోని రంగయ్య పల్లి గ్రామ నూతన సర్పంచ్ మండల రజిని, వార్డు సభ్యులతో కలిసి బుధవారం కేంద్ర మంత్రి, పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ రంగయ్య పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో భీమదేవరపల్లి లో ఎంపీపీ పీఠం కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శ్రీ రామోజు శ్రీనివాస్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, మేకల రాజు, శ్రీనాథ్ ,అజయ్ తదితరులు పాల్గొన్నారు



## బాలుర పరిశీలక గృహంలో ప్రీక్రిస్మస్ వేడుకలు

.ప్రభాతవార్త సుబేదారి:



బుధవారం రోజున ఆటో నగర్ లోని బాలుర పరిశీలక గృహము లో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ వసతి గృహంలోని చిన్నారులతో కేక్ కట్ చేపించి,అందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కుల మతాలకు అతీతంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, మానవత్వం, ప్రేమ వంటి విలువలను ఈ పండుగ గుర్తుచేస్తుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను సిబ్బందికి, బాలలకు వివరించారు.ఈ సందర్భంగా బాలురకు అందిస్తున్న వసతులు, ఆహార పదార్థాల నాణ్యత ను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సహాయ సహకారాలకైననూ బాలురు ఎవరైననూ న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి, తగిన సహాయం పొందవచ్చునని తెలియజేశారు. ఈ వేడుకలో హోమ్ సూపరింటెండెంట్ రమణమూర్తి, హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్



డిసెంబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను బుధవారం రోజున బాలసముద్రంలోని కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబసమేతంగా హాజరై కేక్ కటింగ్‌లో పాల్గొన్నారు. కాగా పాస్టర్ రెవరెండ్ కే. మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఓరుగల్లు ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.బీఆర్ఎస్ హయాంలో అన్ని మతాలకు, అన్ని కులాలకు, అన్ని పండుగలను గౌరవంగా, ఘనంగా ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించడం జరిగిందన్నారు. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులందరికీ కానుకలు అందించిన ఘనత బీఆర్ఎస్, కేసీఆర్ కి దక్కుతుందని తెలిపారు.ఏసు క్రీస్తు బోధనలు, వారి జీవన విధానం అందరికీ ఆదర్శమని, విలువలతో కూడిన జీవితాన్ని గడిపేందుకు దోహదపడుతాయని అన్నారు.కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు సోదా కిరణ్, చెన్నం మధు, సంకు నర్సింగ రావు, నాయకులు పులి రజినీకాంత్, నార్లగిరి రమేష్, బోడ దశరథం, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, గబ్బెట శ్రీనివాస్, నయీమొద్దీన్, కంజర్ల మనోజ్, బైరపాక ప్రశాంత్, సౌరం రఘు, రాజశేఖర్, హరినాథ్, బరిగెల వినయ్, మాచర్ల ప్రభాకర్, శ్రీకాంత్ చారి, గంద్రకోట రాకేష్ యాదవ్, సృజన్, రామ్మూర్తి, జానకీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నాబార్డ్ సహకారంతో మహిళలు ఎదుగాలి

**శిక్షణ తో నైపుణ్యాభివృద్ధి ని మెరుగు పరుచుకోవాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ సిటి డిసెంబర్24 ప్రభాతవార్త



మహిళ ల నైపుణ్యాభివృద్ధి కి నాబార్డ్ సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని దానితో మహిళలు ఆర్థికంగా ఎదుగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ శంభునిపేట లోని అర్ అర్ పంక్షన్ హల్ లో జరిగిన సమావేశానికి నాబార్డ్ వరంగల్ జిల్లా అభివృద్ధి మేనేజర్ చైతన్య రవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నాబార్డ్ తెలంగాణ ప్రాంత చీఫ్ జనరల్ మేనేజర్ బి. ఉదయ్ భాస్కర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 500మంది మహిళ లకు నాబార్డ్ సహకారం తో ఎం సువిద తన సోసైటి ద్వారా శిక్షణ అందివ్వడం సంతోషం అన్నారు. నాబార్డ్ ఎప్పటికప్పుడు మహిళల నైపుణ్యాభివృద్ధికి శిక్షణ, తయారీ, మార్కెటింగ్ పద్ధతులు, డిజిటల్ మార్కెటింగ్‌లో శిక్షణ పొందాలని సూచించారు. హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శనలు, అమ్మకపు మేళాలు నాబార్డ్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా నిర్వహించబడుతున్నాయని, ఈ తరహా కార్యక్రమాలకు నాబార్డ్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని తెలిపారు. మహిళలు తయారు చేసే ప్రతి ఉత్పత్తిలో నాణ్యత అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోనాబార్డ్ డీజీఎం బొల్లా శ్రీనివాసులు, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్ (హనుమకొండ), జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ చైతన్య కుమార్, యూనియన్ బ్యాంక్ డీజీఎం కమలాకర్, మై యువ భారత కోఆర్డినేటర్ చింతల అన్వేష్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మండల పరశురాములు, లీడ్ బ్యాంక్ మేనేజర్ హెచ్. రాజు, జిల్లా సహకార అధికారి నీరజ, హ్యాండ్లూమ్స్ అధికారులు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ రెడ్డి, సహాయ సోషల్ సర్వీస్ సేవా సొసైటీ కార్యదర్శి ఎన్. విజయ్ కుమార్, అభిహార మార్కెటింగ్ ఏజెన్సీ ఎం. సుధారాణి తదితరులు పాల్గొన్నారు.




## కేయుకు వేయికోట్ల రూపాయల నిధులను కేటాయించాలి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వేయి కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. బుధవారం యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో ఎస్ఎఫ్ఐ కేయూ కమిటీ అధ్యక్షులు సాయికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంద శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఉస్మానియా యూనివర్సిటీ తర్వాత రెండవ అతిపెద్ద యూనివర్సిటీ కాకతీయ యూనివర్సిటీ అన్నారు. యూనివర్సిటీలో ఎంతోమంది మేధావులు చదువుకొని దేశంలో గొప్పస్థాయిలో ఉన్నారన్నారు. కేయూ అనేకమైన సమస్యలతో తీవ్రమైన ఇబ్బందుల్లో కూరుకుపోయిందని, విద్యార్థులకు సరిపడా హాస్టల్స్ భవనాలు లేవన్నారు. విద్యార్థులు చదువుకునే డిపార్ట్మెంట్ భవనాలు కొన్ని శిథిలవస్థలో ఉన్నాయన్నారు. అలాగే విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్స్ కూడా లేవన్నారు. కొన్ని ల్యాబ్స్ ఉన్నా పనిచేయడం లేదన్నారు. యూనివర్సిటీ చుట్టు ప్రక్కల ప్రహరిగోడ లేదని, దీని వలన యూనివర్సిటీ భూములు కొన్ని కబ్జాకు గురవుతున్నాయన్నారు. అనేక సమస్యలతో కూడుకున్న కేయూ అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఇప్పుడు జరగబోయే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో కాకతీయ యూనివర్సిటీకి వేయికోట్ల రూపాయల నిధులను మంజూరు చేయాలన్నారు. లేదంటే కేయూలో పెద్దఎత్తున విద్యార్థి సంఘాలు విద్యార్థులు పెద్దఎత్తున ఉద్యమాలు చేయవలసి ఉంటుందని, ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు మల్లేష్, సురాజ్, రాహుల్, ప్రణయ్, రఘు, రవితేజ, సమ్మయ్య, శీను, రమేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## గీసుగొండలో " సెమీ క్రిస్మస్ వేడుకలు"

గీసుగొండ డిసెంబర్ 24 ప్రభాతవార్త:



ప్రేమ్ స్వరూప్ మినిస్ట్రీస్ (పి ఎస్ ఎం )ఎన్జీవో ఆధ్వర్యంలో ముందస్తు" క్రిస్మస్ వేడుకలు" ఘనంగా ఖిగ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రగతి మండల సమాఖ్య గీసుగొండ కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం డాక్టర్ పాల్ విశ్వనాథం నేతృత్వంలో నిర్వహించారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలకు ఖిఏపిఎం ఈశ్వర్ ఖిముఖ్య అతిథులుగా విచ్చేసి "కేక్ కట్ చేసి "అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసు క్రీస్తు బోధనలు ఆచరణీయమని వ్యక్తం చేశారు. యేసుక్రీస్తు జన్మించిన శుభదినం "క్రిస్మస్ " శాంతికి, త్యాగానిక ప్రత్యేకగా క్రిస్మస్. లోకానికి పర్వదినం గా క్రీస్తు జననాన్ని అభిమానిస్తారు. విశ్వాసము , ప్రేమ , కరుణ, దయ ,నిరీక్షణ సందేశంతో ఏసుప్రభు మనకు ఆదర్శ ప్రాయం చేశారు .ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ బిహెచ్ పాల్, కుట్టుమిషన్ టీచర్ ఖిసునీత ,సి. సి లు సురేష్, నరసయ్య, శ్రీలత ,ఎస్ ఏ జయంతిక ఆపరేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ,డాక్టర్ పాల్ విశ్వనాథం నేతృత్వంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఏపీయం ఈశ్వర్ ముఖ్యఅతిథితులుగా విచ్చేసి కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని, వ్యక్తం చేశారు. ఏసుక్రీస్తు జన్మించిన శుభదినం క్రిస్మస్. శాంతికి త్యాగానికి ప్రతిగా క్రిస్మస్ లోకానికి పర్వదినంగా క్రీస్తు జననాన్ని అభిమానిస్తారు. విశ్వాసం, ప్రేమ, కరుణ, దయ, నిరీక్షణ, సందేశంతో ఏసుప్రభు మనకు ఆదర్శప్రాయమని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ సిహెచ్ పాల్, కుట్టు మిషన్ టీచర్ సునీత, సి.సిలు సురేశ్, నర్సయ్య, శ్రీలత, ఎం.ఎస్.ఏ జయంతిక, ఆపరేటర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ విభాగంలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ విభాగంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఫార్మసీ డీన్ ఆచార్య సమ్మయ్య మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ఒకరిపట్ల ఒకరు ప్రేమ, కృతజ్ఞత, ఐక్యత, క్షమాగుణం కలిగి ఉండాలని, క్రీస్తు బోధనలు పాటిస్తే కల్మషం లేకుండా సంతోషంగా కొత్త వెలుగులతో శాంతిమార్గంలో నడవాలన్నారు. విశిష్ట అతిథిగా ప్రొఫెసర్ సాంబారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఫార్మసీ ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్‌ఫెల్లోకు ఎంపికైన డాక్టర్ రాధిక... డాక్టర్ స్వరూపరాణి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ)లో నిర్వహించిన తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ ఇండక్షన్ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీ కి చెందిన ఇద్దరు అధ్యాపకులకు తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ (టీఎఎస్) కు అసోసియేట్ ఫెలోస్‌గా ఎన్నికయ్యారు. వీరిలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. సిహెచ్. రాధిక, ఇంజినీరింగ్ విభాగంల నుంచి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌కు చెందిన డా. స్వరూపారాణి, మెడికల్ సైన్స్ విభాగంలో అసోసియేట్ ఫెలోస్‌గా ఎంపికయ్యారు. వీరిని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

**- ఫార్మసీ కళాశాల గోల్డెన్ జూబ్లీ సమావేశాలకు ఏర్పాట్లు పూర్తి..:**

కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల గోల్డెన్ జూబ్లి ఘన ముగింపు సమావేశాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ప్రతిష్టాత్మక కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల గోల్డెన్ జూబ్లి ఘన ముగింపు సమావేశాలను హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో ఈనెల 27, 28 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆర్గనైజింగ్ కమిటీ గౌరవ చైర్మన్ ఆచార్య వి.మల్లారెడ్డి, చైర్మన్ ఆచార్య వి.కిషన్, కళాశాల పూర్వ విద్యార్థి, అమెరికా సంయుక్త రాష్ట్రాల నివాసి, ప్రవాస భారతీయుడు కన్వీనర్ డాక్టర్ సాంబారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యక్షురాలు ఆచార్య జే.కృష్ణవేణి, డీన్, కన్వీనర్ ఆచార్య గాదె సమ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎన్. ప్రసాద్, వైస్ చైర్మన్ ఆచార్య వై. నరసింహారెడ్డి, ట్రెజరర్ డాక్టర్ బి.నాగరాజు, సంయక్త కార్యదర్శులు డాక్టర్ షాయేద, డాక్టర్ స్వరూప రాణి ఒక ప్రకటనలో తెలిపారు.

## కేయూ టెన్నీస్, టేబుల్ టెన్నీస్ పురుషుల -మహిళల జట్లు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ పురుషుల మహిళల జట్లను ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ క్రీడాకార్యదర్శి ఆచార్య వై వెంకయ్య బుధవారం ఒక ప్రకటన తెలిపారు. బెంగళూరులోని జై యూనివర్సిటీలో జరిగే టెన్నిస్ పోటీలలో టెన్ని జట్టు పాల్గొంటుందని, అలాగే చెన్నైలోని అమిత్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో టేబుల్ టెన్నిస్ జట్టు పాల్గొంటుందని ఆచార్య వెంకయ్య ప్రకటనద్వారా తెలిపారు.



## క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకాలు

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త



క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్ లో ప్రభుత్వం తరపున నిర్వహించిన ప్రీ క్రిస్టమస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీస్తు జననం ప్రపంచ మనుగడను క్రీస్తు పూర్వ, క్రీస్తు శకం గా మార్చివేసిందని, ప్రేమకు, శాంతికి ప్రతీకగా యావత్ ప్రపంచం ఎంతో సంతోషంగా జరుపునుకునే పండుగ గా నిలిచింది అని అన్నారు. బప్రజా ప్రభుత్వం క్రైస్తవ సమాజానికి అండగా ఉంటుందని. ప్రార్థన మందిరాలకు గతం కన్న ఎక్కువ నిధులు మంజూరు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవుల పట్ల తన ప్రేమను చాటుకున్నారు అని అన్నారు. నియోజకవర్గంలో 50 చర్చిలకు కలరింగ్ కోసం నిధులు విడుదల చేసినట్లు, వచ్చే సంవత్సరం మరిన్ని చర్చిలకు కూడా నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, నర్సంపేట మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మీ, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జనగామ నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను , క్షమాగుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. ఈ పర్వదినం క్రిస్టియన్ సోదరుల అందరికి శుభం చేకూరాలని, కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతీఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.

## రాష్ట్ర ఐఎంఏ యాక్షన్‌కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా డా.లక్ష్మీనారాయణనాయక్

**జనగామ టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఐఎంఎ యాక్షన్ కమిటీ కన్వీనర్‌గా జనగామ జిల్లా కేంద్రానికి చెందిన డా. లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతలను నిశ్శంకంగా, సమర్థవంతంగా నెరవేరుస్తానని తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కిషన్, అశోక్, స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ దయాల్ సింగ్‌కు ఈసందర్భంగా లక్ష్మీనారాయణనాయక్ కృతజ్ఞతలు తెలిపారు. డా. లక్ష్మీనారాయణ నాయక్‌కు ఈ నియామకం, తెలంగాణలో వైద్య, ప్రజారోగ్య రంగ అభివృద్ధికి ఆయన మరింత కృషి చేయడానికి ప్రేరణగా నిలుస్తుందని తెలుస్తోంది.

## బీఆర్ఎస్ శ్రేణుల నుంచి కడియంకు నిరసన సెగ..

**రఘునాథపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలకేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులనుండి స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి బుధవారం నిరసన సెగఎదురైంది. రఘునాథపల్లిలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీకి విచ్చేస్తున్న కడియంకు



స్వాగతం పలుకుతున్నట్టుగా బిఆర్ఎస్ శ్రేణులు ఫ్లెక్సీలు ప్లకార్డులు పట్టుకొని మండలపరిషత్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజీనామా చేయాలని, లేదంటే బిఆర్ఎస్ కండువా కప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి లింగాలగణపురం నుండి రఘునాథపల్లి వస్తుండగా నిరసన సమాచారం తెలుసుకున్న స్టేషన్‌ఘన్పూర్, రఘునాథపల్లి పోలీసులు పెద్దఎత్తున చేరుకొని ఆందోళనకారులను అడ్డుకొని, చెదరగొట్టారు. ఆందోళనలో బిఆర్ఎస్ నాయకులు వై.కుమార్‌గౌడ్, ముసిపట్ల విజయ్, గూడ కిరణ్‌లతో పాటు పలువురు ఉన్నారు. అనంతరం కడియం స్థానిక రైతు నివేదికకు చేరుకుని సాదా సీదగా కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసి వెళ్లారు.

## పేదల పెన్నిది కాంగ్రెస్‌ప్రభుత్వం

### - కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి

**బచ్చన్నపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :**

పేదల పెన్నిధి కాంగ్రెస్ ప్రభుత్వంఅని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రయువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బచ్చన్నపేటలో జరిగిన పలు కార్యక్రమాలలో హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, బచ్చన్నపేటలో మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సలేంద్రి కనకయ్యకు సీఎంఆర్ చెక్కును అందించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు మహాత్మచారి సోదరుడి ఇంట్లో జరిగిన శుభకార్యానికి హాజరయ్యారు. తర్వాత కొన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త యాట కమలాకర్ మరణించగా వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మహమ్మద్ మసూద్, నల్లగొని బాలకిషన్, బండ నాగారం సర్పంచ్ ఇజ్జగిరి రాములు, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్‌రెడ్డి, సిద్దులగుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, గుర్రం బాలరాజ్, దిడిగ రమేష్ దతరపు నరేష్, శ్రీను, బాల్నె రాజేష్, వెంకట్ రెడ్డి, సిద్ధిరాములు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలి

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**రఘునాథపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త :**

నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు వారివారి గ్రామాల అభివృద్ధికోసం కృషిచేయాలని స్టేషన్‌ఘన్‌ఫూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రాలలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా



రఘునాథపల్లి మండలానికి సంబందించిన 95మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు 95లక్షల 11వేల 11రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో నాకు అవకాశం ఇస్తే, రఘునాథపల్లి మండలాలకు గోదావరి జలాలు తీసుకువచ్చి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం అశ్వరావుపల్లి, నవాబ్ పేట రిజర్వాయర్లను నింపి కాలువల ద్వారా రెండు మండలాలకు సాగు నీరు తీసుకువచ్చానని తెలిపారు. రెండో పంటకు సైతం పూర్తిస్థాయిలో సాగునీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కొత్తగా ఎంపికైన సర్పంచులు మీ మీ గ్రామాలలో చెరువులు, కుంటలను కాలువల ద్వారా నింపుకోవాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. నేను కాంగ్రెస్, బిఆర్ఎస్, ఇండిపెండెంట్ అనే ఆలోచనను మానుకోవాలని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలని ఎన్నికల తర్వాత అభివృద్ధిపైన మాత్రమే దృష్టి పెట్టాలని వెల్లడించారు. ఎల్లపుడు మీ అందరికీ తోడుగా, అండగా ఉంటానని రాజకీయాలకు అతీతంగా గ్రామాలను, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. మనందరం కలిసి గ్రామాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, తహసీల్దార్, ఎంపీడివో, ఇతర అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కళలను బ్రతికిస్తున్న పగటివేషదారులు

**తరిగొప్పుల, డిసెంబరు 24 ప్రభాతవార్త :**

ఆధునిక వినోద సాంస్కృతిక సాధనాల వల్ల కళలు తగ్గుతున్నప్పటికీ, పగటి వేషదారులు తమ కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలో గత రెండు మూడు రోజులుగా పగటి వేషాలు వేస్తూ బుధవారం రోజున అమ్మవారి శక్తివేషధారణలో అలరించారు. పగటి వేషాల ప్రదర్శనలు ఇస్తూ జీవన పోరాటం సాగిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కళలను జీవిన పోరాటంతో రక్షిస్తున్నందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.







## తరిగొప్పుల సర్పంచ్‌ల ఫోరం మండలఅధ్యక్షుడిగా కొమురయ్య

**తరిగొప్పుల, డిసెంబరు 24 ప్రభాతవార్త :**

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడుగా తరిగొప్పుల మండలంలోని





మాన్సింగ్‌తండా సర్పంచ్ కత్తుల కొమురయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా సభావత్ అలపతి నాయక్, ప్రధాన కార్యదర్శి కావటి సుధాకర్, కోశాధికారి ఎరువ సుజాత, సభ్యులుగా సుంకు అంజయ్య, కొంద్ర తార కుమార్, లావుడ్య సుగుణ, అర్జుల జ్యోతి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు కత్తుల కొమురయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ సమస్యల పరిష్కారానికై ఎల్లవేళలా పాటుపడతానన్నారు. కార్యక్రమంలో పార్టీమండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, అర్జుల మధుసూదన్‌రెడ్డి, పండుగ కనకయ్య, బృంగి శివకుమార్, మూడవత్ సంపత్ నాయక్, కల్వరాజు, భీమానాయక్, మంద చంద్రయ్య, సదయ్య, పల్చని రమేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొర్ర రాజేందర్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

**రఘునాథపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని కుసుంబాయి తండా గ్రామసర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ ను బుధవారం మండల టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ కుమార్, మండల ముఖ్యనాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**-టిఎస్యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి**

**నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

రాష్ట్రంలో పేరుకుపోయిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని టిఎస్యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి డిమాండ్ చేశారు. టిఎస్యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేటలోని గ్రీన్ రిసార్ట్స్ లో టిఎస్యుటిఎఫ్ వరంగల్ జిల్లా విస్తృత కమిటీ సమావేశం టిఎస్యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్.టి.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టులో టెట్ పై రివ్యూ పిటిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎస్.టి.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న టెట్ పై నిర్వహించ తలపెట్టిన పార్లమెంట్ మార్చ్ లో భాగంగా




జనవరి 5,6 తేదీలలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. అసంబద్ధంగా ఉన్న 10 తరగతి టైం టేబుల్ ను మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్కొక్క పరీక్షకు మధ్య 5 నుండి 6 రోజుల విరామం ఇవ్వడం సరి కాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే సి.పి.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని, పెండింగ్ బిల్లులు, డి.ఎ లను వెంటనే క్లియర్ చేస్తామని, పి.ఆర్.సి ని తక్షణమే అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ రెండు సంవత్సరాలు గడిచినా సమస్యలు అలాగే కొనసాగడం శోచనీయమన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు, డి.ఎ లు, పి.ఆర్.సి ప్రకటించాలని, సి.పి.ఎస్ ను రద్దు చేయాలని, 2003 డి.ఎస్.సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె.సోమశేఖర్, మల్లారెడ్డి, యు.టి.ఎఫ్ సీనియర్ నాయకులు కుసుమ భద్రయ్య, అట్ల వెంకటేశ్వర్లు, పట్టాభి, జిల్లా ప్రధానకార్యదర్శి సి. సుజన్ ప్రసాదరావు, ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, మర్రి అన్నాదేవి, కోశాధికారి ఎస్.ఎ.రవూఫ్, కార్యదర్శులు పాక శ్రీనివాస్, జి.విజయ్, టి.లింగమూర్తి, తాటేటి కుమార్, కొంగర రవీందర్, కె.రమేష్, డి.సమ్మక్క, నామోజు శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్, సభ్యులు పోశాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




## బాలాజీలో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

**నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



బాలాజీ విద్యాసంస్థలలో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, అక్షర ద స్కూల్ లో బుధవారం మిని క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ హాజరై మాట్లాడుతూ యేసు క్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారని తెలిపారు . క్రిస్మస్ పండుగ ప్రేమ ,శాంతికి చిహ్నం అని అన్నారు .విద్యార్థులు ఒకరి పట్ల ఒకరు ప్రేమతో శాంతియుతంగా మెలగాలని సూచించారు .ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ జీవిత చరిత్రను తెలిపే విధంగా స్కిట్ రూపంలో డాన్స్ ప్రదర్శించారు. అనంతరం క్రిస్మస్ కేకునుకట్ చేశారు. అనంతరం వింటర్ సీజన్ సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వింటర్ సీజన్ లో ధరించేటి స్వెటర్స్ ,గ్లౌజులు ,సాక్సులు, మంకీ క్యాప్స్ వేసుకొని వచ్చారు .శీతాకాలంలో అందరూ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని అందుకుగాను చలికాలంలో స్వెటర్స్ ,గ్లౌజులు ,సాక్సులు తప్పనిసరిగా ధరించాలని చైర్మన్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, విద్యార్థులకు సూచించారు . ఈ కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్ జ్యోతి మేడం, అక్షర ద స్కూల్ ప్రిన్సిపాల్ జి .భవాని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో బుధవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అండెం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభువైన ఏసు క్రీస్తు చూపిన మార్గంలో నడవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంచుకోవాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందిక ప్రవీణ్,పతకమూరి శైలజ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాకాల తైబందీ ఖరారు

**ఖానాపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని ధన్య గారంగా పేరుగాంచిన పాకాల సరస్సు రబీ తైబంది సాగును బుధవారం అధికారులు ఖరారు చేశారు. పాకాల సరస్సు ప్రస్తుతం నీటిమట్టం 28. 6 అడుగులు ఉండగా పాకాల సరస్సు ఆయకట్టు మొత్తం18193 ఎకరాలు ఉండగా16972 ఎకరాలకు సాగును ఖరారు చేసినట్లు ఈఈ సుదర్శన్ తెలిపారు. సంగెం కాల్వ కింద పదివేల ఎకరాలకు, జాలుబంధం కాలువ3515 ఎకరాలకు, తుంగభంధం కాలువ ఆయకట్టు కింద మొత్తం2321 ఎకరాలు ఉండగా, 1100 ఎకరాలకు( లంబాడి లచ్చక్క బుర్ర) పసునూరు కాలువ కింద 1457 ఎకరాలకు, మాటూవీరారం కాలువ కింద 900 ఎకరాలకు రబీ తైబందీ సాగును ఖరారు చేశారు.



## ఐలమ్మ విగ్రహం ముందు ఫ్లెక్సీని తొలగించాలి

**-సర్పంచ్ కు వినతి పత్రం**

**నల్లబెల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలో గల ఇటీవల నిర్మించిన చాకలి అయిలమ్మ విగ్రహం ముందు ఉన్నటువంటి ఫ్లెక్సీని తొలగించాలని కోరుతూ స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ కు రజక సంఘం గ్రామ అధ్యక్షుడు రాపోల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయుటకు గత 2022 వ సంవత్సరంలో రజక సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ చేసేందుకు నాటి జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ గండె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాముల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, కొన్ని అనివార్య కారణాల వల్ల విగ్రహం ఏర్పాటుకు సంబంధించిన పనులను చేయలేకపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు ఒకటి 2025 నాటి నుండి దాతల సహకారంతో విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన పనులు జరుగుతున్నవని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాని ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసే ప్రాంతానికి ముందు గ్యాస్ కు సంబంధించిన ఫ్లెక్సీ బోర్డు అడ్డంగా ఉంచడంతో విగ్రహ ఏర్పాటుకు ఆటంకం వాటిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఫ్లెక్సీ ని తొలగించడం కోసం గ్రామ సర్పంచ్ నాగెలి జ్యోతి ప్రకాష్ కు రజక సంఘం, తెలంగాణ ఉద్యమకారులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విందు వేడుకలు

**నల్లబెల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార**



రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ సోదరులకు క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం నుండి ముందస్తుగా విందును ఏర్పాటు చేసే కార్యక్రమం చేపట్టింది. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని చర్చిలో ప్రభుత్వం నుండి అందిన విందును స్థానిక తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని చర్చి పాస్టర్లు, క్రిస్టియన్ కుటుంబాలు, స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో మహా అన్నదానం

**నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

పట్టణంలో ని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ ఏర్పాటులో 41వ రోజు చేరుకోగా అన్నప్రసాద వితరణ బాధ్యులు శ్రీరాముల అమృత శంకరయ్య దంపతుల కుమారుడు కార్తీక్ లత దంపతుల కూతురు విష్ణు ప్రియ జన్మదినం, వేముల సంధ్యా సాంబయ్య గౌడ్ మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్, వరంగల్ జిల్లా ఫ్లోర్ లీడర్ నర్సంపేట గిరగాని లాస్య రాహుల్ వర్మ పోలబోయిన నర్సమ్మ కుమారుడు నరసయ్య జయరాణి వెంగళ సురేష్ అనూష బోయిని భరతా లక్ష్మీనారాయణ కంబాల విజయ రవి పేర్ల లావణ్య లక్ష్మణ్ లు స్వామివారి పంచలోహ విగ్రహానికి పూజలు నిర్వహిస్తూ టెంకాయలు మంగళహారతులతో పడి మెట్లు జ్యోతులు వెలిగిస్తూ స్వామివారికి సమర్పించిన నైవేద్యాన్ని మాలధరస్వాములకి ప్రసాద వితరణ చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారు అధ్యక్షులు సైఫా సురేష్, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖరం, బందారుపల్లి చెంచారావు, దొడ్డ వేణు, భూపతి లక్ష్మీనారాయణ, కోమండ్ల భూపాల్ రావు, మల్యాల రాజు, దేశి రాము, మాలధరస్వంలో భక్తులు, మహిళలు, ఇరుముడి కట్టుకున్న స్వాములు బంధుమిత్రులు పాల్గొన్నారు.



# నిమ్న కులాల ఉద్యమ నాయకుడు పెరియర్ రామస్వామి

## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య




**చిట్యాల, డిసెంబర్ 24 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో పెరియర్ రామస్వామి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య హాజరయ్యారు. తొలుత కెరియర్ రామస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ పేరియర్ రామస్వామి 1879 సెప్టెంబర్ 17న జన్మించి, 1973 డిశంబర్ 24న మరణించాడని గుర్తు చేశారు. పెరియర్ 19 ఏళ్ల ప్రాయం లోనే నాగమ్మ అనే బాలికను వివాహమాడరని తెలిపారు. తన తండ్రి మందడించడంతో ఇల్లు విడిచి బెజవాడ, కలకత్తా ,కాశి తిరిగి సన్యాసిగా మారి జ్ఞానాన్ని అర్జించారని పేర్కొన్నారు. పెరియార్ రామస్వామి పేరే ఒక అగ్ని కణం ,చాందస వాదుల గుండెల్లో ఒక పిడుగు ,సాంప్రదాయం పేరా సామాన్యుని పీక్కు తింటున్న బ్రాహ్మణత్వంపై తిరుగుబాటు చేశారని చెప్పారు. సామాన్య మానవుని కాల్చుకు తింటున్న పెత్తందారి వ్యవస్థపై అలుపెరుగని పోరాటం చేశాడని తెలిపారు. అణగారిన వర్గాల ఉన్నతీకరణ స్త్రీ స్వేచ్ఛ అంశాలపై విరామం లెకుండా ఉద్యమిస్తూనే ,తాను నమ్మిన సిద్ధాంతం కోసం వెనకడుగు వేయలేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లా ప్రతాప్, మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, మండల సీనియర్ నాయకులు గుర్రపు తిరుపతి , రాజమోళి, గురుకుంట్ల కిరణ్, నేరెళ్ల సమ్మయ్య ,గడ్డం సదానందం ,పాముకుంట్ల చందర్, కట్కూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కీర్తి రెడ్డి

**చిట్యాల, డిసెంబర్ 24 ప్రభాతవార్త :**



మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన గోల్కొండ కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి , నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి బుధవారం పరామర్శించి, ఓదార్చారు. కుమారస్వామి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె వెంట బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, మండల నాయకులు గోపగాని స్వామి, గజనాల రవీందర్, మార్త అశోక్, గోల్కొండ నరేష్, విజేందర్, ఎర్ర రాకేష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకుడు మధు వంశీకృష్ణ

**చిట్యాల, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**



మండల కేంద్ర శివారు వెంకట్రావుపల్లి (సీ) కి చెందిన కాంగ్రెస్ నాయకుడి గుండా దినేష్ తండ్రి రమేష్ ప్రథమ వర్ధంతి వేడుకలు బుధవారం జరిగాయి. కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీకృష్ణ, పార్టీ శ్రేణులతో హాజరై మృతుడి రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి చిలుకల కొమురయ్య, చిట్యాల టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్లం రాజు, నాయకులు ఉయ్యాల రమేష్ మాటూరి లవన్ బాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్వహించబడుతుంది

### ఎస్సై హేమలత

**చిట్యాల, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**



విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలో నే నిర్ణయించబడుతుందని ఎస్సై హేమలత, కరస్పాండెంట్ గోళ్ల సతీష్ అన్నారు. మండలంలోని ఓడితల శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్ లో బుధవారం మాక్ పార్లమెంట్ ని విద్యార్థులచే నిర్వహించారు. పార్లమెంటు సమావేశాలలో జరిగే అధికార, ప్రతిపక్ష పార్టీల మంత్రులు, ఎంపీలు వ్యవహరించే తీరు ను విద్యార్థులు వ్యవహరించి అద్భుతాన్ని ప్రదర్శించి, ఆకట్టుకున్నారు. వివిధ రకాల బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదం పొందే విధానాన్ని సైతం మాక్ పార్లమెంటు ద్వారా తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ హేమలత, కరస్పాండెంట్ సతీష్ లు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు . దేశ భవిష్యత్తు విద్యార్థుల పై ఆధారపడి ఉందని అన్నారు. భవిష్యత్తు కోసం స్పష్టమైన నిర్ణయాలు తీసుకొని, వాటి సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉన్నత ఆశయాలను ఎంచుకొని ముందుకు సాగాలని , అదృష్టాలపై ఆధారపడరాదని పునరుద్ఘాటించారు. వివిధ గ్రామాల నూతన సర్పంచులు, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు గా చీర్ల అశోక్ రెడ్డి నియామకం

**భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు సంబంధించి కేంద్ర ప్రభుత్వ స్థిర న్యాయవాది ( సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిలింగ్ ) గా చీర్ల అశోక్ రెడ్డి నీ నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించేందుకు ప్రోత్సహించి, మార్గదర్శనం చేసినందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు , తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావు కి, జిల్లా బిజెపి ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు భారత న్యాయ వ్యవహారాల శాఖ కార్యాలయం నుంచి ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ పదవిలో వారు మూడేళ్ల పాటు వారు కొనసాగుతారని తెలిపారు. తమనియామకానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వంపై నమ్మకంతో నన్ను ఎంపిక చేయడంలో వారి సహకారం, ప్రోత్సాహం నాకు మరింత బాధ్యతను కల్పించింది. ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో, న్యాయబద్ధంగా, ప్రజాసేవ భావంతో నిర్వహిస్తానని ఈ సందర్భంగా భూపాలపల్లి బిజెపి నాయకులు అడ్వకేట్ చీర్ల అశోక్ రెడ్డి తెలియజేశారు.

## కేజీబీవీ లో బాల్ దివాస్ వ్యాసరచన పోటీలు

**మొగుళ్లపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త :**

మండలంలోని కోర్కిశాల గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ) హై స్కూల్లో వీర్ బాల్ దివాస్ 26 డిసెంబర్ ని పురస్కరించుకొని ,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి సూచనలతో ప్రతెక్యంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ చైతన్య వీర్ బాల్ దివాస్ యొక్క చారిత్రక ప్రాధాన్యతను విద్యార్థినిలకు తెలియజేయడం, బాలికలలో ధైర్యం, దేశభక్తి, త్యాగ భావనలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. మహిళ సాధికారత కో ఆర్డినటర్ క్రిష్ణ మాట్లాడుతూ పోటీల్లో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొనాలని, దేశసేవ, విద్య విలువ, మహిళా సాధికారత, భేటీ బచావో భేటీ పడావో వంటి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థినీలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు



## జూకల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రేగూరి సమ్మిరెడ్డి

**చిట్యాల, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**



మండలంలోని జూకల్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రేగురి సమ్మిరెడ్డిని నియమించారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు , డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అధ్యక్షతన గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా ముష్కె నాగరాజు, ప్రధాన కార్యదర్శి గా మేకల రామస్వామి, గౌరవ అధ్యక్షుడిగా రేగూరి కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొమ్ము రవి, చిన్న మల్ల మహేష్, సహాయ కార్యదర్శులుగా అవంచ సదానందం, భయగాని రమేష్, సదానందం, కోశాధికారిగా గొడుగు రాజేందర్, ప్రచార కార్యదర్శులుగా భీముని మల్లారెడ్డి, సుర రాజేశ్వరరావు, గౌరవ సభ్యులుగా నల్ల ధర్మారెడ్డి, డబ్బాల మహేందర్, కావాటి సుమన్, నగరం శంకర్, సూర రమేష్ లను నియమించినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు దొంతి రామ్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలోజు సంతోష్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహచరుడికి ఆర్థిక సహాయం చేసిన మిత్రులు

**చిట్యాల, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**

మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన పొన్నగంటి రమేష్ తండ్రి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం దశదినకర్మ జరిగింది. కార్యక్రమానికి రమేష్ సహచరులు 20012002 బ్యాచికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఆపదలో ఉన్న సహచరుని కి రూ 10 వేల ఆర్థిక సహాయం అందించి, భరోసా కల్పించారు. ఏరుకొండ రాజేందర్, అతని స్నేహితులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మానం

**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్**



**బయ్యారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బయ్యారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించగా బుధవారం స్థానిక విజిటి ఫంక్షన్ హాల్లో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ బిఆర్ఎస్ సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో ఎంపిపి, జెడ్పిటిసిని కైవసం చేసుకోవాలని పార్టీ నాయకులను కోరారు. మండలవ్యాప్తంగా 29పంచాయతీల్లో 8పంచాయతీలను బిఆర్ఎస్ గెల్చుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ, ఆంగోతు శ్రీకాంత్‌నాయక్, ఐలయ్య, శ్రీనునాయక్, మురళీకృష్ణ, లక్ష్మణ్‌నాయక్, శ్రీనునాయక్, రేపాకుల వెంకన్న, వీరన్న, సుగుణ, యాకన్న, అనిల్, కల్పన, సునిల్‌నాయక్, వీరబాబు, కొండల్‌నాయక్, శోభన్, శ్రీకాంత్, ఉదయ్, మధుకర్, వెంకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య




**బయ్యారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** బయ్యారం మండలకేంద్రంలో బుధవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రభువుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి,, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అన్నారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని వాటిని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. ఈ పండుగను క్రైస్తవులు, కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, సంపత్‌యాదవ్, వెంకటపతి, సందీప్, ఉపేందర్, శ్రీనివాస్, రమేష్, వెంకన్న, సమత, గణేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రైస్తవ మతపెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-డిఎస్పి తిరుపతిరావు**

**మహబూబాబాద్ క్రైమ్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:**



సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రత్తంగా ఉండాలని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు అన్నారు. బుధవారం జిల్లాలోని కురవి ఏకలవ్య మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో డిఎస్పి పాల్గొని మాట్లాడుతూ టెక్నాలజి అభివృద్ధి చెందుతున్న తరుణంలో సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని, ఆన్‌లైన్ పరిచయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీస్, సిబిఐ అధికారులమని అంటూ వీడియోకాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయని అలాంటి కాల్స్‌కు ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దన్నారు. ఏవరైనా సైబర్ నేరాలకు గురైతే తక్షణమే 1930టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించి దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని సూచించారు. రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్సై గండ్రాతి సతీష్, సైబర్‌క్రైమ్ ఎస్సై కరుణాకర్ పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ తోటలో అంతరపంటలతో అధిక లాభాలు

**-జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి మరియన్న**

**చిన్నగూడూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** ఆయిల్‌ఫామ్ తోటలో అంతరపంటలు వేయడం వలన అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జీనుగు మరియన్న అన్నారు. బుధవారం చిన్నగూడూరు మండలంలోని ఆయిల్‌ఫామ్ తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి ఆరోగ్యంగా ఉండడానికి పోషకాలు అందించే పండ్లతోటలు జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్ కూరగాయాలు సాగుచేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రైతులు మామిడితోటలో పూతదశలో తీసుకోవాల్సిన సంరక్షణ, అంతర పంటల వలన లాభాల గురించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అధికారులు విజయపాల్‌రెడ్డి, అనిల్, అఖిల్, రామ్, రంజిత్, నీరజ, రైతుల మురళీధరరావు, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు పొందాలంటే రైతునమోదు తప్పనిసరి

**-వ్యవసాయ అధికారి రాజు**

**బయ్యారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త:**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతు నమోదు తప్పనిసరి అని బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాజు అన్నారు. బుధవారం మండలంలోని ఇసుకమేది గ్రామంలో సర్పంచ్ కృష్ణకుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట సాగు చేసే పట్టాపాస్ బుక్ కలిగిన ప్రతి రైతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలన్నారు. పట్టా పాస్‌బుక్, ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్ అనుసంధానం చేసియున్న రైతు సదరు వ్యవసాయ విస్తరణ అధికారి క్లస్టర్ లేదా మీసేవా కేంద్రాలలో నమోదు చేయించుకోవాలన్నారు. వీటి వలన ఎరువులు, విత్తనాలు ప్రతి రైతుకు సక్రమంగా అందేవిధంగా మార్గం సుగమం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో తేజస్విని, గ్రామ రైతులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

**గార్ల, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** గార్ల మండలం సేవకుల ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినం వేడుకల్లో భాగంగా బుధవారం అధ్యక్షులు రేవ తిమోతి, సెక్రటరీ రేవా జోసేఫ్, ట్రెజరర్ ఇసాక్ సేవక్ ఆధ్వర్యంలో స్థానిక యేసు కృపాప్రార్థన మందిర ఆవరణలో నిర్వహించిన సెమిక్రిస్మస్ వేడుకల్లో మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ బానోత్ పార్వతి హథిరాం వేడుకలను ప్రారంభించారు. తొలుత ప్రార్థన మందిరంలో సేవకులు, భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పార్వతిహథిరాం మాట్లాడుతూ లోక రక్షకుడు ఏసుక్రీస్తు చూపిన మార్గంలో పయనించి కరుణ, త్యాగం, శాంతి మార్గాలను అలవర్చుకోవాలని కోరుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



## వార్త కథనానికి స్పందన

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ పట్టణంలో రోడ్లపై చెత్తచెదారం పెరుకపోయి పందులు స్వైర విహారం చేయగా ఈ నెల 23న వార్త దినపత్రికలో 'మానుకోటలో పందుల స్వైర విహారం' కథనాన్ని ప్రచురించగా సంబంధిత మున్సిపాలిటి అధికారులు స్పందించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి తమ సిబ్బందితో రోడ్లపై పెరుకపోయిన చెత్త, సైడ్ డ్రైనేజిలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. దీంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సమస్యను దినపత్రికలో ప్రచురించి పరిష్కారం అయ్యే దిశగా కృషిచేసిన వార్త దినపత్రిక విలేఖరికి, మున్సిపల్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**గార్ల, డిసెంబర్ 24, ప్రభాతవార్త:**



గార్ల మండలంలోని పూసల తండాలో ప్రమాదవశాత్తు వ్యక్తి బావిలో పడి మృతిచెందినట్లు ఎస్సై వెంకటరెడ్డి తెలిపారు. మృతుని తల్లి రంగి పిర్యాదు మేరకు తన కుమారుడు భూక్య చిన్న(40) గ్రామానికి చెందిన భూక్య కిషన్‌కు చెందిన భూమిని కౌలుకు చేస్తుండగా వ్యవసాయ బావిలో పడిపోయిన మోటార్ ను బావిలో దిగి వెతుకున్న క్రమంలో ప్రమాదవశాత్తు బావిలోని కంపకు చిక్కుకొని ఊపిరాడక మరణించాడన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నట్టల నివారణ మందు పంపిణీ

నెల్లికుదురు,డిసెంబర్ 24,ప్రభాత వా

మ్తండలంలోని మునిగలవీడు గ్రామంలో ఉపసర్పంచ్ కొమ్మనబోయిన



మల్లయ్యా,స్థానిక పశు వైద్యధికారి సోమ శ్రీనివాస్ తో కలిసి గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నూతన గ్రామ సర్పంచ్ బొల్లికొండ చైతన్య నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల కార్యదర్శి కొమ్మనబోయిన వెంకన్న, సభ్యులు పెద్దగోల్ల ఉప్పలయ్య, కడబోయిన శ్రీను, కొమ్మనబోయిన శ్రీశైలం !!ముత్తయ్య, కొమరయ్య, జక్కుల చంద్రయా మరియు గువ్వ ఉప్పలయ్య , పాయిలి వెంకన్న, బద్దె మల్లయ్య వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తుప్పతూరి రాజు యాదవ్ , బైస్ రాజేష్ మరియు బీజేపీ నాయకులు దుస్స యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన భూస్రా

నర్సింహులపేట,డిసెంబర్24. ప్రభాతవార్త



నర్సింహులపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి భూస్ర రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైందని ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 19న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రతిభ కనబరిచిన సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన భూస్రా రాష్ట్ర స్థాయికి ఎంపికైందని,మెదక్ జిల్లా మనోహరాబాద్ లో జరగనున్న పోటీలలో పాల్గొంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం భూస్రాను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం విఫలం

### డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట,డిసెంబర్24. ప్రభాతవార్త

గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని రాబోయేది మన రోజులేనని.. అధైర్య పడకుండా ఉండాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచి,వార్డు సభ్యులుగా పోటీ చేసి ఓటమి చెందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు, కార్యకర్తలకు మనోధైర్యం కల్పిస్తూ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గెలుపు ఓటములు సహజం అని ప్రజల్లోనే ఉండి ప్రజా సమస్యల కొరకు పోరాటాలు చేయాలని సూచించారు. బిఆర్ఎస్ తరఫున గెలిచిన వార్డు సభ్యులు ఎల్లవులు ఉపేందర్,కొమ్మిరే ఉపేంద్ర,దూరు శ్రీపాల్,భేతమల్ల శోభ లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉగ్గంపల్లి నూతన సర్పంచ్ గా గెలుపొందిన ఆయు పాషాను కార్యకర్తలు,నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మైదం దేవేందర్,మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్,మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ లు మిర్యాల వెంకన్న,కాలసాని వెంకటరెడ్డి,బొల్లం రమేష్ బాబు,కొత్త రవీందర్ రెడ్డి,మంద వెంకన్న,సుంకరి చంద్రయ్య,కొండబత్తిని కిరణ్ కు



## పరపతి ఉన్నోళ్లకే "పరపతి" సంఘం యూరియా

నర్సింహులపేట,డిసెంబర్24 ప్రభాతవార్త :

ఒకపక్క అన్నదాత తిండీ తిప్పలు లేకుండా ఉదయాన్నే యూరియా కోసం బారులు తీరి బస్తా కోసం కుస్తీ పడుతుంటే మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఒకరు చక్రం తిప్పుతూ పైరవీకారులకే యూరియా తరలిస్తున్నారని మండలంలోని కొంత మంది రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని భూమి రికార్డుల పరంగా పంటల సాగు పరంగా పరిశీలించి సమగ్రంగా యూరియాను పంపిణీ చేయాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే..మండల వ్యాప్తంగా 9,350 మంది రైతులు ఉంటే వారిలో 5,200 మంది రైతులకు మాత్రమే యూరియా కార్డులు అందజేశారని మరి యూరియా కార్డులు లేని వారి పరిస్థితి ఏంటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగతా వారందరికీ బ్యూరో కార్డులు అందజేయాలని మండల రైతులు కోరుతున్నారు.

## ఇంకెన్నాళ్లు రైతులకు యూరియా తిప్పలు

### పోలీస్ పహారా మయ

### యూరియా పంపిణీ నర్సింహులపేటలో బారులు తీరిన రైతులు

నర్సింహులపేట,డిసెంబర్2 ప్రభాతవార్త

వానకాలం సీజన్ అయిపోయి యాసంగి పంటకాలం ప్రారంభం అయినప్పటికీ కూడా యూరియా కోసం అన్నదాతలకు అవస్థలు తప్పడం



లేదు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల వ్యాప్తంగా వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో యూరియా అవసరం పెరిగింది. యూరియా కొరతతో రైతన్నలు పస్తులుండి క్యూ లైన్ లో ఉన్నా దొరకని పరిస్థితి ఏర్పడ్డది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి 1150 యూరియా బస్తాలు వచ్చిందని తెలుసుకున్న రైతులు ఉదయం నుంచే సొసైటీ వద్దకు చేరుకుని క్యూ కట్టారు. వివిధ గ్రామాల నుండి రైతులు పెద్ద ఎత్తున తరలిరావడంతో స్థానిక ఎస్ఐ మాలోత్ సురేష్ పహార నడుమ రైతులకు టోకెన్లను అందజేసి వాటి ద్వారా బస్తాలను పంపిణీ చేశారు.

## పార్టీ విధివిధానాలకు వ్యతిరేకంగా ఎవరు నడుచుకున్నా చర్యలు తప్పవు

### మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్

నరసింహుల పేట డిసెంబర్24 ప్రభాతవార్త

పార్టీ విధి విధానాలకు ఎవరైనా వ్యతిరేకంగా నడుచుకుంటే పార్టీ పరంగా ఎంతటి వారి పైన అయినా క్రమశిక్షణ చర్యలు తప్పవని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు బుధవారం మండలంలోని పెద్ద నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సర్పంచ్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించిన అజ్మీర వీరన్న బానోతు వీరన్న పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు వీరస్వామి రవీందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు మధు రాములు వంశీ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## పశువుల హాస్పిటల్ భవన నిర్మాణానికి కృషి


### -సర్పంచ్ కరుజుగుత్త గోపాల్

సంగెం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

పశువుల హాస్పిటల్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని సర్పంచ్ కరుజుగుత్త గోపాల్ హామీ ఇచ్చారు. నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా సంగెం మండల పరిధిలోని గ్రామంలో సంగెం మండల పశువైద్యాధికారి వల్లే రాజు ఆధ్వర్యంలో గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇటీవల తీగరాజు పల్లి గ్రామ నూతన సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మూడో రోజుకి గ్రామంలో తొలి కార్యక్రమానికి హాజరై గొర్రెల, మేకలకు ఉచిత నట్టల నివారణ టీకాలు వేసి ఉపసర్పంచ్ సోలగూడి ప్రవీణ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో 2000 గొర్రెల మేకలకు ఉచిత నట్టల మందును గ్రామంలోని మల్లికార్జున గొర్రెల కాపరుల సంఘానికి సర్పంచ్ గోపాల్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని గొర్ల కాపర్లు తమ గొర్లను మేకలను సురక్షితంగా ఆరోగ్యంగా ఎలాంటి రోగాల బారిన పడకుండా సీజనల్ వారిగా వ్యాధి నివారణ టీకాలు వాటికి కావాల్సిన మందులు డాక్టర్ సలహా సూచన మేరకు వాడి తమ గొర్రెలను తమ జీవాలను కాపాడుకుంటూ ఎలాంటి వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ జీవాలపై తమ జీవనోపాధి పొందాలని ఆయన సూచించారు. గ్రామంలో ప్రజల కోరిక మేరకు పశువుల ఆసుపత్రి భవన నిర్మాణం గావించుకొనుటకు ప్రభుత్వ



స్థలం ఉందని భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి తూచా తప్పకుండా పశువుల ఆసుపత్రి భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు గావించుట కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ హామీ ఇచ్చారు. పశు వైద్యాధికారి డాక్టర్ రాజు మాట్లాడుతూ జీవాలను ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తుండాలని గొర్రెల పాకలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గొర్రెలు కానీ మేకలు కానీ రోగాలు సోకిన వాటిని మందలో ఉంచకుండా వేరు చేయాలని సీజనల్ వ్యాధులు సోకకుండా తప్పకుండా టీకాలు వేయించి తాము తమ జీవాలను కాపాడుకున్నప్పుడే తమ కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున గొర్రెల కాపరుల సంగెం అధ్యక్షులు వార్డు మెంబర్ గొట్టి కుమారస్వామి, యాదవ కుల సంఘ పెద్ద గొల్ల వార్డు మెంబర్ గోదెల ఈశ్వర్, గొర్రెల కాపరుల సంఘం ఉపాధ్యక్షులు బత్తుల బక్కయ్య, సంఘ కమిటీ సభ్యులు బీరయ్య, ఎం బాల కొమురయ్య, బి దేవేందర్, డి దూడయ్య, ఏసబోయిన దేవేందర్, పి గట్టయ్య, ఏ ఐలయ్య, డి దూడయ్య, కొమురయ్య, ఎల్లయ్య, మాజీ సర్పంచ్ మైనాల చంద్రయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కర్చు గుత్తా రమ, నాయకులు రంగరాజు మహేష్ చంద్ర, ఇటుకల సుమన్, మైనాల రవీందర్, వార్డు మెంబర్లు ఏం సతీష్, ఇజ్జగిరి రాణి, శ్రీకాంత్, రంగరాజు అరుణ అశోక్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# నిర్మల్ పురస్కార్ అవార్డుకు కృషి చేయాలి

## నూతన సర్పంచ్‌కు వాకర్స్ అభినందన

**గూడూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

గ్రామ సర్పంచ్‌గా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకునే విధంగా పని చేస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి నిర్మల్ పురస్కార్ అవార్డుకు ఎంపికయ్యే విధంగా గూడూరు సర్పంచ్ సునీతకొమ్మాలునాయక్ కృషి చేయాలని గూడూరు సిఐ సూర్యప్రకాష్ అన్నారు. స్థానిక అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడుగా



కొనసాగుతున్న వాంకుడోతు కొమ్మాలునాయక్ సతీమణి సునీత గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్‌గా ఎన్నికై పదవీ భాధ్యతలు చేపట్టిన సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సిఐ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పట్టణంలో మళ్లీ మొదలైన కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టి మహిళల నమ్మకాన్ని కాపాడాలని, చెడు వ్యవసనాలకు గురువుతున్న యువత పట్ల, మహిళల రక్షణ, ప్రజారోగ్యం పట్ల ధృష్టి సారించాలని కోరారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసి ఎండి కాసిం మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా పట్టణాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ముయ్యబోయిన వెంకన్న, ముక్తవరం సత్యనారాయణలు మాట్లాడుతూ ఎప్పటి మాదిరిగానే కొమ్మాలునాయక్ అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్‌కు తన సహాయసహకారాలను నిరంతరం అందించాలని కోరారు. ఈ సందర్భంగా సునీతకొమ్మాలునాయక్ దంపతులను పూలమాలలు, శాలువాలతో అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం ఇళ్ల ప్లాట్లు చేసి ఉంచిన స్థలంలో తాత్కాలిక వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసుకున్న వాకర్స్ అసోసియేషన్ వారికి త్వరలో ప్రత్యేక మైదానాన్ని వారికి కేటాయించేందుకు కృషి చేస్తామని, గ్రౌండ్‌లో లైటింగ్ సిస్టం కూడా ఏర్పాటు చేస్తామని, గతంలో తామిచ్చిన హామీని నిలువుకుంటామని సర్పంచ్ భర్త కొమ్మాలునాయక్ వెల్లడించారు. ఐదేళ్ల తమ పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ ప్రతినిధులు ఊకె లక్ష్మయ్య, మండల వెంకటేశ్వర్లు, పెనుక ప్రభాకర్, వాంకుడోతు గోపినాథ్, నూనావత్ వీరన్న, కన్న వెంకటేశ్వర్లు, బీరం వెంకట్‌రెడ్డి, అయిలబోయిన వీరయ్య, ముంజాల పూర్ణచందర్, గజ్జి మల్లయ్య, చెవులపల్లి దేవేందర్‌రావు, సయ్యద్ కరీంలతో పాటు గుగులోతు బాలు, భూపతి శ్రీను, మైదం బాబు, వల్లెపు శ్రీనివాస్, మేర్గు మహేష్, సత్యం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ నిర్మాణం ప్రారంభం

**గూడూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతి పరిధిలో నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు పనులను ఆ గ్రామ సర్పంచ్ కమలనరేష్ బుధవారం ప్రారంభించారు. విద్యుత్‌లైన్ ఏర్పాటు కొరకు స్థంభాలు నాటే పనిని టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ మాట్లాడుతూ ప్రధాని చొరవతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పండిత్ దీన్‌దయాళ్ ధర్తి అభజన్ జాతీయ గ్రామీణ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం కింద ప్రతి నిరుపేద కుటుంబానికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చే దిశగా పనులు చేపడుతున్నారన్నారు. ఇందులో భాగంగా మండలంలోని పలు గ్రామాలకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్ సహకారంతో విద్యుత్ లైన్ల ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీదేవేందర్, సైదులు, చంద్రశేఖర్, రమేష్, శ్రీకాంత్, ముత్యం శ్రీను, రమేష్, అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కమల వికాసానికి కేంద్ర పథకాలే కారణం

**గూడూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల కారణంగానే స్థానిక పోరులో పలు చోట్ల బిజెపి సర్పంచ్ స్థానాలను దక్కించుకుందని బిజెపి జిల్లా, మండల అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు, రాసమల్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఊట్ల గ్రామం నుండి పలువురు బిజెపిలో చేరిన సందర్భంగా బుధవారం గూడూరులో నిర్వహించిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణలో గతంలో బిజెపి సాధించిన సర్పంచ్ స్థానాల కంటే ఈసారి మూడు రెట్లు ఆ సంఖ్య పెరిగిందన్నారు. ఇదే ఉత్సాహంతో త్వరలో జరిగే మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో కూడా విజయఢంకా మోగించే దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఊట్ల గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపిలో చేరినట్లు ప్రకటించిన నాయకులు వారికి కాషాయ కండువాలు కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చెల్పూరు వెంకన్నతో పాటు బూత్ అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

# ఎంజిఎన్ఆర్ఇజిఎస్‌నే కొనసాగించాలి

**గూడూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కార్యక్రమాన్ని యదావిధిగా కొనసాగించాలని ఎంసిపిఐయు జిల్లా సహాయకార్యదర్శి నూకల ఉపేందర్ డిమాండ్ చేసారు. ఈమేరకు బుధవారం గూడూరులోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్



మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం పేరు మార్చి చట్టాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. కమ్యూనిస్టు పోరాట ఫలితంగానే కేంద్రంలోని అప్పటి యూపిఏ ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఇజిఎస్‌ను ప్రారంభించి పల్లెల నుండి పేద కుటుంబాలు ఉపాధి కోసం పట్టణాలకు వలసలు పోవడాన్ని నివారించడం జరిగిందన్నారు. గత ఇరవయ్యేళ్లుగా కోట్లాదిమంది పేద ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నదని, ఈ పథకం కింద కేంద్రం నుండి ఇవ్వాల్సిన 90 శాతం నిధులను 60 శాతానికి కుదిస్తూ మిగిలిన 40 శాతాన్ని రాష్ట్రాలే భరించుకోవాలని చెప్పడం దేశవ్యాప్తంగా పేద ప్రజలను ఉపాధికి దూరం చేసినట్లే అవుతుందని విమర్శించారు. ఎన్ఆర్ఇజిఎస్‌ను యదావిధిగా కొనసాగిస్తూ కూలీలకు 200 పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బందెల వీరస్వామి, ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న తహసిల్దార్

**నెక్కొండ, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

నెక్కొండ మండలంలో ట్రూ గాస్పల్ హీలింగ్ మినిస్ట్రీ చర్చి నందు ప్రభుత్వం ద్వారా క్రిస్మస్ వేడుకల్లో తహసీల్దార్ రాజ్ కుమార్, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఎస్సై మహేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి లో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా నాయకులు, యుపిఎఫ్ పాస్టర్స్ ప్రెసిడెంట్ అయినా పాస్టర్ ఏలియా, వైస్ ప్రెసిడెంట్ మోహన్, సెక్రెటరీ సాల్మన్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ మాలోత్ ప్రేమ్ కుమార్, శంకర్, ట్రెజరీ పాస్టర్ ఐజపాల్ సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.






# రైతుల ఐక్యతను దెబ్బతీయడం కోసమే సహకార సంఘాల ఎన్నికల రద్దు

**పర్వతగిరి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

సహకార సంఘాలను సంఘాలను రద్దు చేసే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను రద్దుచేసి నామినేట్ పదవుల ( పోస్టుల) విధానాన్ని ప్రవేశపెట్టడం రైతుల ఐక్యతను విచ్ఛిన్నం చేసే చర్యలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాల్పడుతుందని రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ అన్నారు. ఈ విధానాల ద్వారా రైతులు ఐక్యంగా లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. 1964 లో వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం రైతులను ప్రోత్సహించడం దేశానికి ఆహార భద్రత కల్పించడం లక్ష్యంగా సహకార సంఘాలు ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ మార్కెట్ తర హాలో



నామినేట్ పోస్టుల విధానాన్ని కొనసాగించడం సహకార సంఘాలను రైతుల నుంచి దూరం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తున్న విధానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శించాడు. నామినేట్ పోస్టుల విధానాన్ని తక్షణమే విరమించాలి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రైతులు ఐక్య పోరాటాలు ద్వారా సహకార సంఘాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకతీతంగా వ్యవసాయంపై ఆధారపడి జీవించే పంటలు పండిస్తున్న నిజమైన రైతులను మాత్రమే సహకార సంఘాలకు ఎంపిక చేస్తేనే సేవలు సమర్థంగా అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సహకార సంఘాలకు నామినేట్ పోస్టుల విధానాన్ని వెంటనే ఉప సవరించుకోవాలని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో రాష్ట్రవ్యాప్తంగా రైతు సంఘాలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# బాంకెట్ హాల్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్మశాలీ ఫంక్షన్ హాల్లో నూతన బాంకెట్ హాల్ ని బుధవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ విజయవంతంగా నిర్వహిస్తున్నారని బాంకెట్ హాల్ కూడా ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వరంగల్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# మద్ది మేడారం జాతరను విజయవంతం చేయాలి

**-ప్లాస్టిక్ రహిత జాతరగా గుర్తింపు తేవాలి**

**-జిల్లా కలెక్టర్ సత్య శారద**

నల్లబెల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



రాబోయే మేడారం జాతర సందర్భంగా మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్ది మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్య శారద పేర్కొన్నారు. మద్ది మేడారం జాతర ప్రాంగణంలో వనదేవతలకు బుధవారం ప్రత్యేక



పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ జాతర కమిటీ చైర్మన్ గాదే సుదర్శన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత అధ్యక్షతన జరిగిన జాతర సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ జాతర సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సంబంధిత పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ ఐబి రెవెన్యూ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు జాతరలో పర్యవేక్షణ చేపడుతూ విజయవంతం చేయాలన్నారు. జాతరలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంతోపాటు పూర్తిగా జాతరలో ప్లాస్టిక్ కనపడకుండా చేసి ప్లాస్టిక్ రహిత మద్ది మేడారం జాతరగా గుర్తింపు తీసుకురావాలన్నారు. జాతరకు సమయం దగ్గర పడుతున్న సమయంలో జాతర అభివృద్ధి కోసం సంబంధిత శాఖ అధికారులు నివేదికలను పంపించినట్లయితే ప్రభుత్వం ద్వారా వెంటనే నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులను చేయించడానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం జాతర ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల జాతర ప్రధాన పూజ పూజారి దురిశెట్టి సమ్మయ్య మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పలకరించి జాతర విషయాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట వివిధ శాఖల అధికారులు, స్థానిక తహసీల్దార్ తాసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, జాతర కమిటీ సభ్యులు, సమీప గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీ సైన్స్ విభాగంలో గోల్డ్ మెడల్ ఏర్పాటు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ లైబ్రరీ సైన్సు విభాగంలో గోల్డ్ మెడల్ ఏర్పాటు - కాకతీయ విశ్వవిద్యాలయ లైబ్రరీసైన్సు విభాగంలో లేట్ బండారి చంద్రశేఖర్, లేట్ బండారి రమణి రత్నం పేరా గోల్డ్ మెడల్ ఏర్పాటు చేసినట్లు, లైబ్రరీసైన్సు విభాగ అధిపతి డాక్టర్ బి.రాధిక రాణి ఒక ప్రకటనలో తెలిపారు. దీని నిమిత్తం రూ3లక్షలు యూనివర్సిటీ గోల్డ్ మెడల్ అకౌంట్‌లో జమ చేసినట్లు, 2027 వార్షిక సంవత్సరం నుంచి మాస్టర్ ఇన్ లైబ్రరీసైన్సులో, అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు అందజేస్తామన్నారు. డీన్ ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ బి.దీపాజ్యోతి, డాక్టర్ బి.రాధికరాణి, డాక్టర్ ఆర్.మేఘ నారావు, డాక్టర్ ఎన్.రమణ, డాక్టర్ కే.భిక్షాలు, పాల్గొన్నారు.

**- చంద్రకాంత్ కోకటె పేరుమీద ఎండోమెంట్ లెక్చర్ ఏర్పాటు..:**

కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఫార్మసీ విభాగ ఆచార్యులు, పూర్వపు వైస్ ఛాన్సలర్ ఆచార్య సి.కే.కోకటె గౌరవార్థం, ఆయన పేరా, ఆయన పరిశోధక విద్యార్థులు, పి.జి. విద్యార్థులు ఎండోమెంట్ లెక్చర్‌ను ఏర్పాటు చేశారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల గోల్డెన్ జూబ్లీసంబరాల నేపథ్యంలో ప్రతి సంవత్సరం ఆగష్టు 15వ తేదిన ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఫార్మసీ" లో లెక్చర్ నిర్వహించే విధంగా ఎండోమెంట్ ఫండ్‌ను ఏర్పాటు చేశారు. దీనికి సంబందించి యూనివర్సిటీ రిజిస్ట్రార్ అకౌంట్ లో జమచేసిన రూ.3లక్షల నగదు మొత్తానికి సంబందించిన జమ రశీదును, వినతిపత్రాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డికి అందచేశారు. ఫార్మసీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతన్నలకు అండగా నిలుస్తున్న జిల్లాయంత్రాంగం

**- నిరంతర పర్యవేక్షణ.. తనిఖీలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ధాన్యం కొనుగోలు ప్రక్రియ అంటేనే ఒక సవాల్‌తోపాటు సమస్యలతో కూడుకున్న ప్రక్రియ అని, కానీ జనగామ జిల్లాలో ఈ ప్రక్రియ చాలా సాఫీగా సజావుగా వేగవంతంగా సాగుతుందని బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. అధికారుల నిరంతర పర్యవేక్షణ, ఆధునిక సౌకర్యాల వినియోగం, వెనువెంటనే సమస్యల పరిష్కారం, తేమశాతం పరిశీలన, ఏరోజు వచ్చిన ధాన్యం అదేరోజున తూకం వేయించడం, ట్యాబ్ ఎంట్రీ చేయించి డబ్బులు వెంటనే జమచేయడం వంటివి చేయడమే ఇందుకు ఉదాహరణగా తెలియచేశారు. అదేవిధంగా ఏసీజన్‌కు ఆ సీజన్‌లో పక్కా కార్యాచరణ వల్ల జిల్లాలో ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్ల వివరాలను కలెక్టర్ తెలిపారు. గత ఖరీఫ్ రికార్డ్ కంటే ప్రస్తుత ఖరీఫ్ 2025-26 సీజన్లో ఇప్పటివరకు 37,101మంది రైతుల నుంచి 14,73,608 క్వింటాళ్ళ వరిధాన్యం కొనుగోలుచేసి మొత్తం 329.74 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఇది గత ఖరీఫ్ 2024-25 సీజన్ కంటే ఎక్కువ అని... గత ఖరీఫ్ 202425 సీజన్లో మొత్తం 9,10,431 క్వింటాళ్ళ వరి ధాన్యం కొనుగోలు చేసి మొత్తం 211.21 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు.అలాగే ఈ ఖరీఫ్ 2025-26 సీజన్లో సన్నధాన్యం అమ్మిన రైతులకు బోనస్ రూపేణా ఇప్పటికే 12.01 కోట్లు వారి అకౌంట్లలో జమ అయ్యిందన్నారు.జిల్లాలో ప్రోక్యూర్మెంట్ మొదలైనప్పటినుంచి నేటివరకు కొనుగోలు కేంద్రాలలో కొన్న ప్యాడి వెనువెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు పంపించి, సంబంధిత కొనుగోలు వివరాలు ఏరోజుకారోజు ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా ఏ జిల్లాలో లేనివిధంగా రైతులకు వేగంగా డబ్బు చెల్లించడంతో రాష్ట్రస్థాయిలో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు.కలెక్టర్ ఆదేశాల మేరకు.. నిరంతరం గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తూ ప్రతీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా, సాఫీగా సాగేలా అధికారులు కృషి చేస్తున్నారన్నారు.

# 'మీ డబ్బు - మీ హక్కు' శిబిరంలో 1.02కోట్లు సెటిల్..!

**-ఆర్‌బిఐ సమన్వయంతో ' మీ డబ్బు - మీ హక్కు' కార్యక్రమం**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మీ డబ్బు - మీ హక్కు" ప్రత్యేక అవగాహన కార్యక్రమంభారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ (డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ - డిఎఫ్ఎస్), తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బిసి), తెలంగాణ ఆదేశాల మేరకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) సమన్వయంతో "మీ డబ్బు - మీ హక్కు" అంశంపై ప్రత్యేక అవగాహన మరియు క్లెయిమ్ సెటిల్మెంట్ శిబిరాన్ని 24.12.2025 నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా బ్యాంకులు, భీమా సంస్థల వద్ద ఫెండింగ్‌లో ఉన్న అనాధరించబడిన (అన్ క్లెయిమ్డ్) డిపాజిట్లు, బీమా మొత్తాలు మరియు ఇతర ఆర్థిక ఆస్తులపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే వాటి పరిష్కారాన్ని సులభతరం చేయడం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా భూపాలపల్లి ఆర్డిఓ రవి, డిఆర్డీఏ పిడి బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ..బ్యాంక్ డిపాజిట్లు, బీమా క్లెయిమ్‌లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు తదితర అనాధరించబడిన ఆర్థిక ఆస్తులకు సంబంధించి హక్కుదారులు, చట్టబద్ద వారసులు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, అవసరమైన పత్రాలతో సంబంధిత బ్యాంకులు లేదా సంస్థలను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమ కాలంలో బ్యాంకు అధికారులు ప్రజలకు పూర్తిస్థాయిలో సహకారం అందించి, గరిష్ఠంగా క్లెయిమ్‌ల పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. చాలా కాలంగా ఖాతాల్లో లావాదేవీలు లేకపోవడం వల్ల వేల కోట్ల రూపాయల విలువైన నిధులు బ్యాంకులు, బీమా సంస్థల వద్ద అనాధరించబడిన నిధులుగా నిల్వ ఉన్నాయని తెలిపారు. వ్యక్తిగత ఖాతాలతో పాటు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఖాతాలు కూడా ఈ కోవలోకి వస్తున్నాయని, సంబంధిత శాఖల అధికారులు బ్యాంకులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కారం సాధించాలని సూచించారు. ఈ శిబిరంలో ఎల్‌డిఎం సహా పలు బ్యాంకులు, భీమా సంస్థలు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసి, అనాధరించబడిన డిపాజిట్లు, భీమా క్లెయిమ్‌లపై సమగ్ర సమాచారం అందించాయి. క్లెయిమ్ విధానం, అవసరమైన పత్రాలు, దరఖాస్తు ప్రక్రియలను వివరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయగా, క్లెయిమ్ దరఖాస్తు ఫారాలు కూడా అందుబాటులో ఉంచారని తెలిపారు. ప్రజలు తమ గుర్తింపు పత్రాలు, ఖాతా వివరాలతో కౌంటర్లను సంప్రదిస్తే అవసరమైన సమాచారం సులభంగా పొందవచ్చని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తరపున 65 లక్షల రూపాయలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున 34 లక్షల రూపాయలు వివిధ బ్యాంకుల ద్వారా 3 లక్షల రూపాయలు మొత్తం 1 కోటి 2 లక్షలు రూపాయలు ఇప్పటివరకు సెటిల్ చేయడం జరిగిందని తెలియజేసారు. ఈ సందర్భంగా కొంత మంది ఖాతాదారులకు క్లెయిమ్ పరిష్కార పత్రాలు ఆర్డీఓ, పీడీడిఆర్‌డిఏ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈజిఎం జీఎస్ శ్రీహరి, ఎస్ఎల్‌బిసి, హైదరాబాద్, వై.యశ్వంత్ సాయి, ఏజీఎం, ఆర్‌బిఐ, ఏఎన్‌వి సుబ్బారావు, ప్రాంతీయ మేనేజర్, ఎస్‌బిఐ బ్యాంక్ వరంగల్ రూరల్, ఎ.తిరుపతి , లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, వివిధ బ్యాంకుల, ఇన్సూరెన్స్ కంపెనీల బ్రాంచ్ మేనేజర్లు, ప్రభుత్వ శాఖల అధికారులు, ఖాతాదారులు హాజరయ్యారు.

## చారిత్రక కట్టడాలను ఆస్వాదించాలంటే

**-వరంగల్,మానుకోటను సందర్శించాలిందే**

**-పర్యాటక పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతావార్త:



రాష్ట్రంలో చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వైభవాన్ని ఆస్వాదించాలంటే ఉమ్మడి వరంగల్, మహబూబాబాద్‌ను సందర్శించాల్సిందేనని మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయుల చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, వేయిస్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం, ఘనపురం కోటగుళ్ళు, లక్నవరం సరస్సు, పాకాల సరస్సు, బోగత జలపాతం, మేడారం జాతర, ఏటూరునాగారం, తాడ్వాయి అభయారణ్యాలు, మహబూబాబాద్ పరిధిలోని బయ్యారం పెద్దచెరువు, భీమునిపాదం, కురవి,తాళ్లపూసపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం, ఇనుగుర్తి దేవాలయం, ఏడు బావులు, అద్భుతమైన చెరువులు తదితర పర్యాటక ప్రదేశాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల పరిచయంలో భాగంగా 100ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్లుగా మార్చేందుకు పర్యాటక అభివృద్ధి సంస్థ సరికొత్త ప్రయత్నాన్ని ప్రారంభించిందన్నారు. ఆయా ప్రాంతాలకు హైదరాబాద్‌తో పాటు జిల్లాలకు పర్యాటకుల్ని పెంచాలన్నది ప్రధాన లక్ష్యం అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటక శాఖ అధికారి ఎం.శివాజీ, డిపిఆర్‌ఓ రాజేంద్రప్రసాద్, టూరిజం ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్ కే.లోకేశ్వర్‌లు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పోస్ట్ మెన్‌కు సన్మానం

చెన్నారావుపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేట తపాలా కార్యాలయం నుండి బదిలీపై వెళ్తున్న పోస్ట్ మెన్ కు బుధవారం ఘనంగా సన్మానించారు. చెన్నారావుపేట సబ్ పోస్ట్ ఆఫీసు నందు ఇదే గ్రామానికి చెందిన చందుల రంజిత్ కుమార్ పోస్ట్ మాన్ గా గత 16సంవత్సరాలుగా సేవలు అందించారు. కాగా తన ఉద్యోగ విధుల్లో భాగంగా హైదరాబాద్ నాంపల్లి పోస్ట్ ఆఫీస్ కు బదిలీ అయ్యారు. ఈ మేరకు చెన్నారావుపేట సబ్ పోస్ట్ ఆఫీసు నందు పోస్ట్ మెన్ కు షాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన ఇక్కడ చేసిన సేవలను కొనియాడారు. సబ్ పోస్ట్ మాస్టర్ అనిల్ కుమార్, ఆఫీస్ సిబ్బంది వడ్లకొండ రాజ్ కుమార్, శ్రీకాంత్, శివ కుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పశుసంపదను పెంపొందించుకోవాలి

### గొర్రెలకు నట్టల మందు పంపిణీ

దుగ్గొండి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



పశుసంపదను పెంపొందించుకోవాలని సర్పంచ్ దేగం సుజాత సుధాకర్ అన్నారు. మండలంలోని మగ్రిపల్లి గ్రామంలో బుధవారం గొర్రెలకు నట్ల మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి బాలాజీ, ఉపసర్పంచ్ బోయిని రంజిత్, కుంట రాజ్ కుమార్, శివాజీ, ఇనుముల కిషోర్, గొర్రె రవి, రమేష్, సానబోయిన కొమురయ్య, శ్రీపతి సాంబయ్య, కూకట్ల రమేష్, కత్తుల రాజాలు, వైద్య సిబ్బంది ప్రసాద్, పావని, ఎలక్షన్ రైతులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా కోసం అధైర్య పడొద్దు

దుగ్గొండి, డిసెంబర్ 24, ప్రభాతవార్త

రైతులు యూరియా కోసం అధైర్య పడద్దని మండల వ్యవసాయ అధికారి శ్యామ్ అన్నారు మండలంలోని తిమ్మంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం 444 బస్తాలు 20 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని ఉదయం తెల్లవారుజాము నుండి యూరియా కోసం సొసైటీల వద్ద రైతులు ఎదురుచూపులు చూడవద్దని చెప్పులను లైన్ లో పెట్ట వద్దన్నారు మహమ్మదాపురం సొసైటీకి 333 బస్తాలు 15 మెట్రిక్ టన్నులు, మల్లంపల్లి 333 బస్తాలు 15 మెట్రిక్ టన్నులు, లక్ష్మీపురం 444 బస్తాలు 20 మెట్రిక్ టన్నులు, నాచినపల్లి 444 బస్తాలు 20 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేశారన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు యూరియా బస్తాలను అందే విధంగా చేస్తామన్నారు. వరుస క్రమంలో నిలబడి బస్తాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజేష్, విజయ్ రైతులు పాల్గొన్నారు



## చేతన గ్లోబల్ ఫౌండేషన్ కెనడా ప్రతినిధిగా నెమలిపురి సీతారామారావు

బయ్యారం,ప్రభాత వార్త,డిసెంబర్ 24.




ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న చేతన గ్లోబల్ ఫౌండేషన్ కెనడా ప్రతినిధి గా నెమలిపురి సీతారామారావు నియమిస్తున్నట్లు బయ్యారం మండలానికి చెందిన చేతన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెనిగళ్ళ రవికుమార్ పేర్కొన్నారు. సీతారామారావు స్వగ్రామం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు ప్రస్తుతం ఆయన కెనడాలో నివసిస్తున్నారు. కంప్యూటర్స్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ఆయన కెనడాలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పని చేస్తున్నారు.గత కొంత కాలంగా ఆయన కెనడా, భారతదేశంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్థానిక గట్టయ్య సెంటర్ లో బుధవారం జరిగిన చేతన ఫౌండేషన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఫౌండేషన్ కెనడా ప్రతినిధి నియమించటం పట్ల చేతన ఫౌండేషన్ సభ్యులు దొడ్డా సీతారామారావు,ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, షేక్ రషీద్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



చిన్న పిల్లలకు టీకాలు వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. జన్మించిన పసిపాపకు టీకాలు వేయిస్తే వ్యాధులు దరిచేరమన్నారు. ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి చిన్నపిల్లలు తప్పిపోకుండా టీకాలు వేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ సాంబయ్య, ఏఎన్ఎంలు రజిత, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహమ్మద్ అంకూస్‌కి నివాళులు అర్పించిన నాయకులు

నెక్కొండ, డిసెంబర్ 24, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అంకుస్ అనారోగ్యంతో మృతిచెందగానెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణలు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వీరితోపాటు మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మైనారిటీ నాయకులు షేక్ షబ్బీర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు రావుల మధుకర్, రెడ్డి, రామారపు శిరీష రాము, ఎండి అమీర్, యాట వినీత్, మోటం కిట్టు ,ఐదునూరి ప్రభాకర్, తాళ్ల పెల్లి భాస్కర్, వనం ఏకాంతం తదితరులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## సీనియర్ జర్నలిస్ట్ ఆరెళ్లి నరేందర్ గారికి ఘన నివాళులు..!!

### అంత్యక్రియల్లో పాల్గొన్న మండలి ప్రతిపక్ష నేత, మాజీ స్పీకర్ మధుసూదనా చారి.

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎల్‌బీ నగర్‌లో నివాసం ఉంటున్న సీనియర్ జర్నలిస్ట్ ఆరెల్లి నరేందర్ క్యాన్సర్ వ్యాధితో మృతి చెందడం జర్నలిజం రంగానికి తీరని లోటని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టి యు డబ్ల్యూ జే , ఐజెయు జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ తెలిపారు.దశాబ్దాల పాటు జర్నలిజం రంగంలో సేవలందించిన నరేందర్ ప్రజా సమస్యలపై నిర్భయంగా కలం ఝుళిపిస్తూ, నిజాయితీతో కూడిన పాత్రికేయుడిగా జిల్లాలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల గొంతుకగా నిలుస్తూ, సమాజ హితమే ధ్యేయంగా జర్నలిజాన్ని వృత్తిగా కాక బాధ్యతగా నిర్వహించిన వ్యక్తిగా సమాజానికి నరేందర్ గుర్తుండిపోతారన్నారు.నరేందర్ మృతి వార్త తెలియగానే జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు, స్నేహితులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన అంత్యక్రియల్లో తెలంగాణ మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రతిపక్ష నేత మదుసుదనాచారి గారు పాల్గొని పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపడం జర్నలిస్టు లోకానికి సంతోషకరంగా ఉందని తెలిపారు.అంత్యక్రియల కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు, మిత్రులు పాల్గొని నరేందర్ గారు జర్నలిజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆరెల్లి నరేందర్ గారు జర్నలిజం రంగానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## విశిష్ట సేవలు అందించినందుకు ఏరియా హాస్పిటల్ డాక్టర్ బ్రహ్మయ్య కు సన్మానం

భూపాలపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త:



56వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా విశిష్ట సేవలు అందించినందుకు సింగరేణి చీఫ్ మెడికల్ డాక్టర్ కిరణ్ రాజ్ భూపాలపల్లి లోని ఏరియా హాస్పిటల్ డాక్టర్ బ్రహ్మయ్యకు ప్రశంస పత్రాలు ఏరియాకు పంపించడం జరిగింది అందులో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జీఎం రాజేశ్వర్ రెడ్డి ఆయనను అభినందిస్తూ శాలువా కప్పి పూల మొక్క అందజేసి సర్టిఫికెట్ ప్రధానం చేశారు. అనంతరం జి ఏం మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణలో డాక్టర్ బ్రహ్మయ్య అందించిన సేవలు ప్రశంసనీయమని సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న అధికారులు సంస్థకు గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా అంకితభావంతో సేవలు కొనసాగించాలని ఆయన ఆకాక్షి ంచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డాక్టర్ గోపికృష్ణ డాక్టర్ సురేష్ ,శైలజ, తిలక్ పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్ పాయ్ జయంతి

భూపాలపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త

శ్రీ అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి సందర్భంగా బుధవారం భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్లో దీపోత్సవాలు కార్యక్రమం బిజెపి అర్బన్ అధ్యక్షులు గీసా సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ హాజరై దీపోత్సవ కాంతులతో నివాళులు అర్పించడం జరిగింది. వాజ్పేయి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంబాల రాజయ్య, అశోక్ రెడ్డి, కరివేదా మనోహర్, కోరే సుధాకర్, మారెళ్ళ సేనాపతి, చెక్క శంకర్, బుర రమేష్, చిత్తారి రాకేష్, మల్లయ్య ,మిరియాల మల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల శ్రమను గుర్తించడంలో విఫలమైన ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

**భూపాలపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

కార్మికుల శ్రమను గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సింగరేణి సొమ్ముతో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు సోకులు పడుతున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి డే అంటే కార్మికులకు, సింగరేణి ఉద్యోగులకు పెద్ద పండుగ గతంలో సింగరేణి డే ను అంగరంగ వైభవంగా నిర్వహించుకునే వారు. సింగరేణి డే సందర్భంగా కార్మికులను, ఉద్యోగులను సత్కరించుకునే వారు మరియు సింగరేణి కార్మిక కుటుంబ సభ్యులకు గేమ్స్ వంటివి నిర్వహించే వారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సొమ్ముతో సోకులు పడి, సింగరేణి కార్మికుల శ్రమను గుర్తించడంలో విఫలమైనది. అదే విదంగా కేసీఆర్ అనారోగ్యంతో బాధపడే సింగరేణి కార్మికుని అన్ఫిట్ కింద వారి కుటుంబం లో ఒక్కరికి జాబ్ ఇవ్వడం జరిగింది.




కానీ నేడు మెడికల్ బోర్డు పెట్టడం లేదు మరియు అందులో జరిగే అన్యాయాలపై ఊసే లేదు. అనారోగ్యంతో బాధపడుతున్న సింగరేణి కార్మికులపై మెడికల్ బోర్డు కనికరం చూపడం లేదు. అదే విధంగా 1000 క్వార్టర్స్ అనుకుని డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి దానిని కాలబెట్టడంతో ఏర్పడిన వాయు కాలుష్యం తో పిల్లలు, పెద్దలు ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టి కి తీసుకురాగ డంపింగ్ యార్డు వద్దకు వెళ్ళి పరిశీలించి, సింగరేణి జిఎం గారితో ఫోన్లో వివరించి, వెంటనే డంపింగ్ యార్డు అక్కడి నుండి తరలించాలని కోరడం జరిగింది. ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ఈ ప్రభుత్వం సోకులు పడుతుంది అని ఏద్దేవా చేశారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో అధికారులను బెదిరించి నామినేషన్ విత్ డ్రా చేసుకుని, డిపాజిట్ డబ్బులు తీసుకున్న వ్యక్తి మళ్ళీ పోటీలో పాల్గొనేలా చేశారు. రంగాపురం గ్రామంలో మేము బలపరిచిన వ్యక్తి గెలిస్తే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచినట్టు ప్రకటించారు. కొన్ని చోట్ల కొంతమంది నాయకులు మామిడి తోటలోకి పీలించు మరీ బెదిరించడం జరిగింది. అయిన ఎక్కడ కూడా తగ్గని బిఆర్ఎస్ కార్యకర్తలు అన్ని గ్రామాల్లో అధికార పార్టీ అభ్యర్థులకు గట్టి పోటీ ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా పాత్రికేయ మిత్రుడు కీ.శే అరెల్లి నరేందర్ అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు. జీసస్ పుట్టినరోజు సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా క్రిస్టియన్ సోదరులు జరుపుకుంటున్న క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆ జీసస్ ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ , పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్ తదితర నాయకులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్‌గా మోరే శశి కిరణ్ రెడ్డి నియామకం

**మొగుళ్లపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త :**



మండల కేంద్రానికి చెందిన న్యాయవాది మోరే శశికిరణ్ రెడ్డిని తెలంగాణ హైకోర్టులో కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ గా కేంద్ర ప్రభుత్వం బుధవారం నియమించింది. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకంతో రాబోయే మూడు సంవత్సరాల పాటు మోరే శశి కిరణ్ తెలంగాణ హైకోర్టులో కేంద్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించనున్నారు. న్యాయ రంగంలో ఆయనకు ఉన్న అనుభవం,నిబద్దత, న్యాయ పరిజ్ఞానాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ బాధ్యతలను అప్పగించినట్లు న్యాయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. సాధారణ రైతు అయిన మోరే రాజిరెడ్డిరమణ దంపతుల కుమారుడైన న్యాయవాది మోరే శశికిరణ్ రెడ్డి కి ఇలాంటి కీలక బాద్యత దక్కడం గర్వకారణమని, బంధువులు, స్థానిక ప్రజలు, న్యాయవాద సంఘాలు మోరే శశి కిరణ్ గారికి పలువురు అభినందనలు తెలియజేశారు.

# దివ్యాంగులకు.. సదావకాశం..

## ఈ నెల 27, 28 తేదిలలో ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



గత 15 సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ ఐఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ, తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామి స్వచ్ఛంద సంస్థగా వెలుగొందుతుంది. ఇప్పటికే వేలాది క్యాంపులు నిర్వహించిన ఆలయ ఫౌండేషన్ ఈనెల 27, 28 తేదిలలో వరంగల్ పట్టణంలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ కొత్తవాడ ఎంవి కాలనీలోని హాల్‌లో ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ బుధవారం జమ్మికుంటలో ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదవశాత్తు, పలు ఇతర కారణాల వల్ల కాళ్లు కోల్పోయి వికలాంగులైన వారికి ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి హైద్రాబాద్ వారి సహాకారంతో కాళ్లులేని దివ్యాంగులకు జైపూర్ టెక్నలజీతో తయారు చేసిన కృత్రిమ కాలును అమర్చడం జరుగుతుందని గుణసాగర్ వెల్లడించారు. ఇప్పటికే కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో ఉచిత వైద్య శిబిరాలు ప్రత్యేకంగా కంటి వైద్య శిబిరాలు ప్రత్యేకమైన హార్ట్ డిసిజ్ పేషంట్లకు ప్రత్యేకక్యాంపులు నిర్వహించడం జరిగిందని ఉన్నతవిద్యలు చదువుకునే పేద, నిరుపేద విద్యార్థులకు ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాకారం అందించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. కరీంనగర్ జిల్లాలోని దివ్యాంగులు 27, 27 శని, ఆదివారాలలో జరిగే ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీని కాళ్లు లేని వారు సద్వినియోగం చేసుకోవాలని అవసరమైనవారు ముందస్తుగా ఈ సెల్ నెంబర్ 9652110751కు సమాచారం అందించాలని గుణసాగర్ తన ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

# జమ్మికుంట పట్టణ నడిబడ్డున.. మారెమ్రోగిన అయ్యప్ప పడిపూజ..

## అశేశంగా తరలివచ్చిన దీక్షలు తీసుకున్న అయ్యప్ప స్వాములు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఉత్తర తెలంగాణలో అధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం ముక్కోటి దేవతలకు నెలవుగా మారడంతో సంవత్సరం పొడవున నిత్యం ఎదో ఒక ఆలయంలో ప్రత్యేక పూజలు, వ్రతాలు, హోమాలు, యజ్ఞాలు, అభిషేకాలు జరుగుతూనే ఉంటాయి. అందులో భాగంగానే గత నెల నవంబర్ 16వ తేదిన ప్రారంభమైన శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజలు జమ్మికుంట పట్టణంలో 45రోజులుగా అబాలగోబాలాన్ని సృష్టిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హజరైయ్యారు. వందలాది సంఖ్యలో మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు నిత్యం అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే హోమాలకు, ప్రత్యేక పూజలకు సకుటుంబ సపరివార సమేతంగా హజరవుతుండడంతో ఆలయం కిటకిటలాడుతుంది. ఎక్కడ చూసిన పగలు, రాత్రి వేళలో అయ్యప్ప స్వామి పడిపూజలు అంబరాన్నంటే సంబరాలతో కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే మంగళవారం రాత్రి మంచిర్యాల జిల్లా గూడెంగుట్ట శ్రీ అయ్యప్పస్వామి అన్నవరం సత్యదేవుని పీఠాధిపతిగా 40ఏళ్లుగా సుపరిచితులైన చక్రవర్తుల పురుషోత్తమచార్యులు, జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి 40వసారి అయ్యప్ప మాల ధరించి వందలాది మంది బృందంతో మండల దీక్షలు కొనసాగిస్తున్నారు. వీరి ఇద్దరి ఆధ్వర్యంలో 18వ శబరియాత్ర చేస్తున్న దుంప మల్లయ్య గురుస్వామి పట్టణంలో నిర్వహించిన మహాదివ్య, భవ్య పడిపూజ జమ్మికుంట పట్టణాన్ని "స్వామియే శరణం అయ్యప్ప" అన్న శరుణుఘోషతో పట్టణంలోని దిక్కులు పిక్కటిల్లాయి. సాయంత్రం 7గంటలకు ప్రారంభమైన పడిపూజ రాత్రి 12గంటల వరకు కేరళ రాష్ట్రంలోని శబరిమలై అయ్యప్ప స్వామి



ఆలయంలో జరిగే విధి విధానంతోనే పలు తాంత్రిక పద్దతులలో చక్రవర్తుల పురుషోత్తమచార్యులు చేసిన పూజలు భక్తులు ఎంతగానో అకట్టుకున్నాయి. ఐదు గంటల పాటు కొనసాగిన మహాపడిపూజలో గణపతిపూజ, సుబ్రహ్మణ్యపూజ, శ్రీ అయ్యప్ప స్వామిపూజ, శివపార్వతుల పూజ, శ్రీ ఆంజనేయస్వామి పూజ, మహాలక్ష్మిదేవి పూజలను దేదివ్యమానంగా నిర్వహించారు. సదానందం గురుస్వామి భజనమండలి ఆధ్వర్యంలో అయ్యప్ప భజనపాటలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 18మెట్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ఒక్కొక్క మెట్టు ఔనత్యాన్ని భక్తులకు వివరించారు. 18సార్లు మాల ధరించి, శబరిమలైకి బయలుదేరుతున్న దుంప మల్లయ్య గురుస్వామి దంపతులను చక్రవర్తుల పురుషోత్తమచార్యులు, సిరిమల్లె జయేందర్ గురుస్వామిలు కొబ్బరిమొక్క, మంత్రదండం అందించి, ఆశీర్వచనాలు అందజేసారు. పళ్లికట్టు శబరిమలక్కు.. కల్లుం..ముల్లుం కాలికే మెత్తెయ్.. అంటూ భజనపాట పట్టణంలో భక్తులను ఉత్తేజపర్చింది. అనంతరం పడి ముట్టించిన సమయంలో శరుణుఘోషతో ప్రాంగణం మారుమ్రోగిపోయింది. ఈ సంవత్సరం జరిగిన పడిపూజల్లో మహోన్నతమైన పడిపూజగా భక్తులు చెప్పుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మామిడాల మనోహర్‌గురుస్వామి, అయిత శివప్రసాద్ గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ఒగ్గు రమేష్ గురుస్వామి, దండ ఎల్లారెడ్డి గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, సామాల ప్రతాప రెడ్డి గురుస్వామి, అడువాల శ్రీధర్ గురుస్వామి, సహార శ్రీనివాస్ గురుస్వామి, జంగిల్ సుధాకర్ గురుస్వామి, జగదీశ్వర్ గురుస్వామి, ఒల్లాల దామోదర్ గురుస్వామి, మురళి గురుస్వామి, వెంకట్‌రెడ్డి గురుస్వామిలతో పాటు వందలాది మంది అయ్యప్ప స్వాములు, మహిళలు, పిల్లలు హజరైయ్యారు.

**24గంటల అఖండ మణికంఠ నామస్మరణ..**

జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఉదయం అయ్యప్ప స్వామి అఖండ నామస్మరణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాస్‌శర్మ, ప్రేమ్‌శర్మల ఆధ్వర్యంలో వందలాదిగా తరలివచ్చిన అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో " ఓం మణికంఠాయనమ:.. ఓం మణికంఠాయనమ:.. ఈ అఖండ నామస్మరణ రెండు వందల మంది అయ్యప్ప స్వాములతో 24గంటల పాటు స్మరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం గురువారం ఉదయం 6గంటల వరకు కొనసాగుతుందని అర్చకులు శ్రీనివాసశర్మ తెలిపారు.

**నేడు జమ్మికుంటలో.. ఇంటింట అయ్యప్ప.. ఊరంతా అయ్యప్ప.. రథయాత్ర..**

జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం 27వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ప్రతియేట పట్టణంలో ఆలయంలో ఉన్న ఉత్సవమూర్తి అయ్యప్ప స్వామి పంచలోహా విగ్రహాన్ని సర్వంగా సుందరంగా అలంకరించి, సువర్ణరథంపై అధిష్టించి, వేలాదిగా తరలివచ్చే అయ్యప్ప స్వాములు స్వామివారిని జమ్మికుంట అయ్యప్పస్వామి ఆలయం నుండి పట్టణంలోని పురవీదుల గుండా బాజభజంత్రిలు, నృత్యాలు, కొలాటాలు, భజనపాటలతో అంబరాన్నంటే సంబరాలతో స్వామివారిని నేడు గురువారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు ఊరేగింపు జరిపి, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలోని

పుష్కరి కోనేరులో స్వామివారికి చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి విజ్ఞప్తి చేసారు.

# నట్టల మందుల పంపిణీ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ పట్టణంలో 4వ వార్డులో బుధవారం ప్రభుత్వం చేపట్టిన గొర్రెలు, మేకలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ గొర్రెల, మేకల పెంపకందారుల అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, వెటర్నరీ డాక్టర్ రవీందర్ రెడ్డి లు పాల్గొని రైతులకు ఉచిత నట్టల మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ లు సత్య లక్ష్మి, ఆర్. శ్రీనివాస్, ఆఫీస్ సబార్డినేట్ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని

కాజీపేట్ డిసెంబర్24(ప్రభాతవార్త)

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన శాసన సభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి,ఈ పండుగ ప్రేమ, శాంతి, కరుణ, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు 2 హృదయపూర్వకంగా క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయఆకాంక్షి ంచారు.క్రిస్మస్ పండుగ ద్వారా ప్రపంచానికి శాంతి సందేశం అందిందని, మానవత్వం,సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను అందరికీ గుర్తు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన పేర్కొన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని రెండు ప్రధాన చర్చిలకు ఒక్కొక్కటికి 1,00,000.2 లక్షల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులు క్రిస్మస్ వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేందుకు దోహదపడతాయని తెలిపారు.నియోజకవర్గంలోని 50 చర్చిలకు సుందరీకరణ, అలంకరణ పనుల నిమిత్తం ఒక్కొక్క చర్చికి రూ.30,000 చొప్పున నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఈ చర్యలతో చర్చిల పరిసరాలు పండుగ శోభతో మరింత ఆహ్లాదకరంగా మారనున్నాయని ఎమ్మెల్యే




పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ,అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుందని నాయిని.రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మతాల మధ్య ఐక్యత, సామరస్యమే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపని, ప్రజలంతా కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడమే నిజమైన అభివృద్ధికి సంకేతమని అన్నారు.ఈ క్రిస్మస్ సందర్భంగా వరంగల్ పశ్చిమ ప్రజల జీవితాల్లో సుఖశాంతులు,ఆరోగ్యం, సమృద్ధి నిండాలని కోరుకుంటూ,ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఎమ్మెల్యే,నాయిని. రాజేందర్ రెడ్డి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## 58వ సీనియర్ జాతీయ ఖో ఖో పోటీలు



కాజీపేట్ డిసెంబర్24(ప్రభాతవార్త)

58వ సీనియర్ జాతీయ ఖో ఖో పోటీలు వచ్చే నెల అనగా జనవరి 11 నుండి 15 వరకు కాజీపేట రైల్వే స్టేడియంలో,నిర్వహించనున్నారు.ఖో ఖో ఫెడరేషన్ అఫ్ ఇండియా సౌజన్యంతో తెలంగాణ ఖో ఖో సంఘం ఆధ్వర్యంలో జరగనున్న ఈ పోటీల నిర్వహణకై క్రీడాకారుల వసతులు మైదానం ఎఫ్ అనుమతుల కొరకై సికింద్రాబాద్ లోని రైల్ నిలయం దక్షి ణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ని కలిసి వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్,జంగా.రాఘవరెడ్డి

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన దాస్యం



డిసెంబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

భారత రాష్ట్ర సమితి పార్టీ 48వ డివిజన్ యువ నాయకులు పబ్బోజు శ్రీకాంత చారి పేరిట రూపొందించిన 2026వ సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు హరినాథ్, నాయకులు శ్రీనాథ్, హబీబ్, శ్రీనివాస్, గిరిధర్, నరేష్, పప్పు పటేల్, మహ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర్ దర్గాకు గిలాఫ్ సమర్పించిన దాస్యం వినయ్ భాస్కర్

డిసెంబర్ 24 ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గా షరీఫ్ 814వ ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బుధవారం మైనార్టీ నాయకులతో కలిసి గిలాఫ్ సమర్పించారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు, అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, మైనార్టీ నాయకులు నయీమొద్దీన్, షఫీ, ఖలీల్, అఫ్జల్, హుస్సేన్, ఖుబేర్, మహమూద్, తస్లీమ్, ముర్తజా, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## తౌటిరెడ్డి.లక్ష్మారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన అరూరి

కాజీపేట్ డిసెంబర్24(ప్రభాతవార్త)

వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 64వ పరిధిలోని టేకులగూడెం గ్రామానికి చెందిన తౌటిరెడ్డి.లక్ష్మారెడ్డి మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,అరూరి.రమేష్



## ధర్మసాగర్ 4వ వార్డులో సెమీ క్రిస్మస్ వేడుకలు

ధర్మసాగర్ డిసెంబర్ 24 ( ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామపంచాయతీ 4వ వార్డులో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో 4వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన కొట్టె భానుచందర్ అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 4 వ వార్డ్ సభ్యుడు కొట్టె భానుచందర్ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తు పుట్టిన సందర్భాన్ని పండుగలా జరుపుకునే రోజు అని ఆరోజుకు సంపూర్ణత చేకూరాలంటే క్రీస్తు చూపిన మంచి మార్గంలో నడవాలని మనలను మనం ప్రేమించుకున్నట్లే మన పొరుగు వారిని ప్రేమించాలని అప్పుడే క్రిస్మస్ కు అర్థం ఉంటుందని అన్నారు. అందుకోసమే క్రిస్మస్ వేడుకను మీ మధ్య జరుపుకుంటున్నానని అన్నారు. కుల మత ప్రసక్తి లేకుండా తనను 4వ వార్డు సభ్యునిగా గెలిపించిన సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.వార్డు సభ్యులతో కలసి క్రిస్మస్ కేక్ కట్ చేసి దానిని అందరితో పంచి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 4వ వార్డులోని కుటుంబ సభ్యులు యువకులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ అయిన ఉద్యోగ,ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

డిసెంబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: బుధవారం 24 డిసెంబర్ 2025 రోజున తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన కమిటీ మరియు తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు నిరాహారదీక్షలు సందర్భంగా హన్మకొండ ఏకశిలా(జయశంకర్) పార్కు దగ్గర, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని పెన్షనర్స్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఈ. నర్సింహారెడ్డి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీ దర్ల ధర్మేంద్ర డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వక్తలు వి. రాం మనోహర్, కందుకూరి దేవదాసు, కడారి భోగేశ్వర్,టి.పురుషోత్తం,కె.సుధీర్ బాబు లు మాట్లాడుతూ, మార్చి 2024 నుండి నవంబర్ 2025 వరకు రిటైర్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సి న రిటైర్మెంట్ బకాయిలను 20 నెలలు గడిచినా చెల్లించకపోవడం దారుణమని, పెన్షనర్లను మానసికంగా వేధించడమేనని, తీవ్ర అనారోగ్యానికి గురి చేయడం ప్రభుత్వానికి సరియైనది కాదని వక్తలు డిమాండ్ చేశారు. మార్చి 2024 నవంబర్ 2025 వరకు పెన్షనర్లకు బకాయి వడ్డ పెండింగ్ బకాయిలన్నింటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రిటైర్ అయిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించకపోవడంతో పెన్షనర్లు పిల్లల పెండ్లి చేయలేక, ఇల్లు కట్టుకోలేక, చేసిన అప్పులు తీర్చలేక, బ్యాంకు ఈయంఐ లు చెల్లించలేక వృద్ధ తల్లి దండ్రులను చూసు కోలేక నానా ఇబ్బందులకు గురిఅవుతూ,తమ ఆరోగ్యాన్ని బాగు చేసుకోలేని దయనీయమైన స్థితిలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపుగా 35 మంది రిటైర్డ్ అయిన పెన్షనర్లు రిటైర్మెంట్ బకాయిలు రాకపోవడంతో బాధతో, కృంగిపోయి, ఆరోగ్యం క్షీ ణించి చనిపోవడం జరిగినది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపుగా 14000 మంది రిటైర్డ్ అయ్యారు. వీరికి 20 నెలల నుండి బకాయిలు చెల్లించలేని కారణంగా పెన్షనర్లు విసిగి, వేసారి కొంతమంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇంకా చాలామంది తీవ్రమైన అనారోగ్యం తో ఆస్పత్రి లో చేరి చనిపోయే పరిస్థితి లో ఉన్నారు. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి రాష్ట్రంలోని 14 వేల మంది ఇటీవల రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలను కాపాడాలని, వెంటనే పెండింగ్ బకాయిలు అన్నింటిని ఏకమొత్తంలో చెల్లించాలని,డిమాండ్ చేశారు.

## మేదా కాన్సెప్ట్ స్కూల్లో క్రిస్మస్ ఘనంగా వేడుకలు

కాజీపేట్ డిసెంబర్24(ప్రభాతవార్త)

కాజీపేట్ రహమత్ నగర్ లో మేదా కాన్సెప్ట్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ విద్యార్థులు వివిధ రంగు రంగుల డ్రస్సులతో ఏసుక్రీస్తు జన్మదినాన్ని కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్,డైరెక్టర్,వి. మధుకర్ రెడ్డి మాట్లాడుతూ శాంతిదూత ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా జరుపుకునే క్రిస్మస్ పర్వదినం మనందరి జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని మనస్పూర్తిగా కోరుకుంటూ క్రైస్తవ సోదరులకు,విద్యార్థులకు, తల్లిదండ్రులకు,శుభాకాంక్షలు తెలుపుతున్నాను. క్రీస్తు చూపిన ప్రేమ,క్షమ, సహనం,సేవ వంటి విలువలు ఈనాటి సమాజానికి మరింత అవసరం. అని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ , తదితరులు పాల్గొన్నారు.

## గాజుల మురళీ కృష్ణ కి వాల్‌మార్ట్‌లో రూ.44 లక్షల ప్యాకేజీ

కాజీపేట్ డిసెంబర్24(ప్రభాతవార్త)

గాజుల మురళి కృష్ణ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ(అమెరికా) సంస్థ వాల్‌మార్ట్ లో ఉద్యోగం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. వార్షికంగా రూ.44 లక్షల ప్యాకేజీతో నియామకం పొందడం విశేషం.సంవత్సరం తర్వాత అమెరికాలో ఉద్యోగం చేసేలా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు.మురళి కృష్ణ గతంలో విప్రో,ఎల్జీ ఐ ఎమ్ మైండ్ ట్రీ ఈపీఎమ్ వంటి ప్రముఖ ఐటీ సంస్థల్లో పనిచేశారు. అక్కడి అనుభవంతో తన సాంకేతిక నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని, వాల్‌మార్ట్ సంస్థలో ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని సాధించారు.సాధారణ నేపథ్యంతో వచ్చి, కఠినమైన శ్రమ, పట్టుదలతో అంతర్జాతీయ స్థాయి ఉద్యోగాన్ని పొందిన మురళి కృష్ణ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన సాధనపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జింకురాం తండా సర్పంచిగా గుగులో సునీత శ్రీనివాస్ అభివృద్ధి లక్ష్యం

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 24

రాయపర్తి మండల కేంద్రంలోని జింక్ రామ్ తండా గ్రామ సర్పంచిగా గుగులోత్ సునీత శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గా భారీ విజయం సాధించారు. వారు మాట్లాడుతూ జింకురాం తండా అభివృద్ధి నాయొక్క లక్ష ్యం ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకెళ్తాను అలాగే డ్రైనేజీ సిస్టం తండాలోని ప్రతి వాడకు సిసి రోడ్లు త్రాగునీరు, విద్యుత్ స్తంభాలు, జింకురాం తండాలో



ప్రతి పౌరుడికి ఆరోగ్యం విషయంలో ఆశా కార్యకర్తలతో, వైద్య సేవలు అందిస్తానని జింక్ రాం తండాను మండలంలో మంచి అభివృద్ధి చెందిన తండాగా అభివృద్ధి చేస్తానని నాకు పై నమ్మకం ఉంచిన, జింకురాం తండా ప్రజలకు సదా కృతజ్ఞతతో రుణపడి ఉంటానని తెలియజేశారు.